
GRK
శాతవాహనులు

# శాతవాహనులు

ఆంధ్ర దేశ రాజకీయ చరిత్ర శాతవాహనులతో ప్రారంభమైంది. వీరు బ్రాహ్మణులు అయినప్పటికీ రాజకీయంగా సమర్ధవంతంగా పరిపాలించడమే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఆంధ్రదేశ ఔన్నత్యానికి  కృషి చేసారు

శాతవాహనుల చరిత్రను పునర్నిర్మించడానికి రెండు రకాలైన ఆధారాలు లభిస్తున్నాయి.

1. పురావస్తు ఆధారాలు
2. సాహిత్య ఆధారాలు

పురావస్తు ఆధారాలు

అనేక శాసనాలు శాతవాహనుల రాజకీయ, సాంస్కృతిక చరిత్రను వివరిస్తున్నాయి. దేవి నాగానిక వేయించిన నానాఘాట్ శాసనం ఆమె భర్త మొదటి శాతకర్ణి విజయాలను వివరిస్తుంది. గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణి విజయాలను, వివిధ బిరుదులను తెలుపుతుంది. గౌతమీపుత్ర శాతకర్ణి వేయించిన కార్లే శాసనం, వాశిష్ఠీపుత్ర పులోమావి/ రెండో పులోమావి వేయించిన అమరావతి శాసనం, యజ్ఞశ్రీ శాతకర్ణి వేయించిన చినగంజాం శాసనం, మూడో పులోమావి కాలంలో వేసిన మ్యాకదోని శాసనాలు శాతవాహనుల చరిత్రను వివరిస్తున్నాయి. ఇవే కాకుండా వారి సమకాలీన పాలకుల శాసనాల్లో కూడా అనేక ఆధారాలు లభిస్తున్నాయి. అశోకుడి 13వ శిలాశాసనం, ఎర్రగుడి శాసనాలు, ఖారవేలుడి హతిగుంఫా శాసనం, చస్తనుడి అంధే శాసనం, రుద్రదాముని జునాగఢ్ శాసనాల్లో కూడా అనేక ఆధారాలు లభిస్తున్నాయి.



శాతవాహనుల కాలంలో సీసం-రాగితో తయారుచేసిన ఫోటేన్ నాణేలతోపాటు అనేక రోమన్ నాణేలు, జోగల్ తంబి నాణేలు నాటి ఆర్థిక, మత పరిస్థితులను వివరిస్తున్నాయి. శాద్వాహణ శ్రీముఖ పేరుతో ఉన్న నాణేలు కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల, మునులగుట్ట ప్రదేశాల్లో లభించాయి. నహపాణుడిని ఓడించి గౌతమీపుత్ర శాతకర్ణి పునర్ముద్రించిన జోగల్ తంబి నాణేలు మహారాష్ట్ర ప్రాంతంలో లభించాయి. రెండో పులోమావి వేయించిన ఓడ బొమ్మ నాణేలు, యజ్ఞశ్రీ శాతకర్ణి వేయించిన తెరచాప ఓడబొమ్మ నాణేలు నాటి నౌకా వాణిజ్య అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధిని తెలియజేస్తున్నాయి. శాతవాహనుల కాలంనాటి ప్రధాన బంగారు నాణెం సువర్ణం కాగా నాటి వెండి నాణెం కర్షాపణం.



నాడు ఒక సువర్ణం 35 కర్షాపణాలతో సమానమని తెలుస్తోంది. శాతవాహన రాజు అపీలకుని నాణెం చత్తీస్‌గఢ్ ప్రాంతంలో లభించింది. నాటి కట్టడాల్లో ముఖ్యమైన అమరావతి, భట్టిప్రోలు, జగ్గయ్యపేట, శాలిహుండం లాంటి స్తూప, చైత్య విహారాలు శాతవాహన కాలం నాటి వాస్తు, కళారంగాల అభివృద్ధిని తెలియజేస్తున్నాయి. కోటిలింగాల ప్రాంతంలో బట్టి ఇటుకలతో నిర్మించిన బావులు బయల్పడినవి.

### లిఖిత/ వాఙ్మయ/ సాహిత్య ఆధారాలు

శాతవాహనుల చరిత్రను తెలియజేస్తూ అనేక రచనలు వెలువడ్డాయి. పురాణాలు, జైన, బౌద్ధ సాహిత్యం, విదేశీయుల రచనలు అనేకం శాతవాహనుల గురించి వివరిస్తున్నాయి. మత్స్యపురాణం 30 మంది శాతవాహన చక్రవర్తులు 400 సంవత్సరాలు ఆంధ్ర దేశాన్ని పాలించారని వివరిస్తుంది. ప్రాకృత భాషలో హాలుడు రచించిన గాథాసప్తశతి, గుణాఢ్యుడు రచించినబృహత్ కథ, శాతవాహన కాలంనాటి ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, మత పరిస్థితులను వివరిస్తున్నాయి. శాతవాహనుల సాంఘిక, మత పరిస్థితులు తెలుసుకోవడానికి ఉన్న ప్రధాన ఆధారం గాథాసప్తశతి, శర్వవర్మ సంస్కృత భాషలో రచించిన కాతంత్ర వ్యాకరణం, కుతూహలుడి రచన - లీలావతి పరిణయం, సోమదేవసూరి రచించిన కథా సరిత్సాగరం నాటి ప్రధాన సాహిత్య ఆధారాలు. ఇవే కాకుండా విదేశీయులు, గ్రీకు నావికులు, రచయితలు రచించిన గ్రంథాలు కూడా ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.ప్లినీ రచించిన నేచురల్ హిస్టరీ, టాలమీ గ్రంథం జాగ్రఫీ, పేరు తెలియని గ్రీకు నావికుడు రాసిన పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ గ్రంథాలు కూడా ఎంతో సమాచారాన్ని ఇస్తున్నాయి.




### శాతవాహనుల జన్మస్థలం, రాజధానులపై ఉన్న భిన్నాభిప్రాయాలు

శాతవాహనుల జన్మస్థలం, రాజధానులపై చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయాలు

ఉన్నాయి. శాసన, సాహిత్య ఆధారాలను అనుసరించి శాతవాహనులు ఆంధ్రులని అనేకమంది చరిత్రకారులు చెప్పారు. ముఖ్యంగా స్మిత్, రాప్సన్; భండార్కర్, గుత్తి వెంకటరావు, నేలటూరి వెంకట రామయ్య, మల్లంపల్లి సోమశేఖర శర్మ... వీరంతా శాతవాహనులు ఆంధ్రులు అనే అభిప్రాయాన్ని వెల్లడించారు. 'శాతవాహనులు ఆంధ్రులకు భృత్యులు' అని భండార్కర్ పేర్కొన్నాడు. కానీ, శ్రీనివాస అయ్యంగార్, పుసాల్కర్ లాంటి చరిత్రకారులు శాతవాహనులు మహారాష్ట్రులు అని పేర్కొన్నారు. సుక్తాంకర్ లాంటి చరిత్రకారులు మాత్రం శాతవాహనులను కన్నడిగులు అన్నారు. వి.వి.మిరాసి అనే చరిత్రకారుడు శాతవాహనుల జన్మస్థలం విదర్భ అని తెలిపాడు. అయితే పురావస్తు, సాహిత్య ఆధారాలను అనుసరించి చాలామంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం శాతవాహనులు ఆంధ్రులే. ఇక రాజధాని విషయంలో కూడా అనేక భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బార్నెట్, బర్జెస్, స్మిత్ లాంటి చరిత్రకారులు శాతవాహనుల తొలి రాజధాని కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళం అని పేర్కొన్నారు. ఆర్.జి.భండార్కర్ ధాన్యకటకాన్ని శాతవాహనుల రాజధాని అని వివరించాడు. రాయ్ చౌదరి ప్రకారం శాతవాహనుల రాజధాని విజయవాడ. కానీ జైన వాఙ్మయం ప్రకారం శాతవాహనుల తొలి రాజధాని ప్రతిష్ఠానపురం లేదా పైఠాన్. ఆధునిక చరిత్రకారులు కొందరు శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల అని పేర్కొంటున్నారు. ఈ భిన్నాభిప్రాయాలను పరిశీలించిన తర్వాత అత్యధికులు శాతవాహనుల తొలి రాజధాని నేటి మహారాష్ట్రలోని పైఠాన్ లేదా ప్రతిష్ఠానపురం అని, మలి రాజధాని అమరావతి లేదా ధాన్యకటకం (గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్) అని అంగీకరిస్తున్నారు. శాతవాహనుల పరిపాలన ప్రారంభకాలం గురించి కూడా భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బి.ఎస్.ఎల్.హనుమంతరావు శ్రీముఖుడి పాలన క్రీ.పూ.271లో ప్రారంభమైనట్లు పేర్కొనగా, బుహ్లర్, ఖండవల్లి లక్ష్మీరంజనం లాంటి చరిత్రకారులు క్రీ.శ.225లో ప్రారంభమైనట్లుగా పేర్కొన్నారు.

---

శాతవాహనులు బ్రాహ్మణ కులానికి చెందినవారు. వైదిక మతస్థులు. ఆంధ్ర అనేది జాతి శబ్దం కాగా, శాతవాహన అనేది వంశ నామం. శాతవాహనుల పాలన శ్రీముఖుడితో ప్రారంభం కాగా, చివరి శాతవాహన రాజు మూడో పులోమావితో వంశం అంతరించింది.

శ్రీముఖుడు: శాతవాహన వంశ మూలపురుషుడు శ్రీముఖుడు.

ఇతడినిబ్రహ్మాండ పురాణం సింధ్రకుడు అని, విష్ణుపురాణం బలిపుచ్ఛక అని, మత్స్యపురాణం సిమకుడు అని, 'భాగవత పురాణం' బలి అని పేర్కొంటున్నాయి. ఇతడు క్రీ.పూ.271 నుంచి 248 వరకు పరిపాలించినట్లు బీఎస్ఎల్ హనుమంతరావు పేర్కొన్నారు. 23 సంవత్సరాలు పాలన చేశాడు. తన కుమారుడు మొదటి శాతకర్ణికి మహారథి త్రణకైరో కుమార్తె నాగానికతో వివాహం



జరిపించాడు. 'శాద్వాహణ' పేరుతో ముద్రించిన నాణేలు కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల, మెదక్ జిల్లాలోని కొండాపూర్ ప్రాంతాల్లో లభించాయి. శ్రీముఖుడు తొలుత జైనమతాభిమాని. కొరవి గోపరాజు రచించిన సింహాసన ద్వాత్రింశిక గ్రంథం శ్రీముఖుడు జైనుడని పేర్కొంది. శ్రీముఖుడి కాలంలో కుంద కుందాచార్యుడు/కొండ కుందాచార్యుడు దిగంబర జైనాన్ని ప్రచారం చేశాడు.

## కృష్ణ (లేదా) కన్హ (248 - 230 BC)

శ్రీముఖుడి అనంతరం అతడి సోదరుడు కన్హ రాజ్యానికి వచ్చాడు. ఇతడు మౌర్య చక్రవర్తి అశోకుడికి సమకాలికుడు అని చరిత్రకారులు పేర్కొంటారు. కన్హ నాసిక్‌లో శ్రమణులకు గుహాలయాలు తవ్వించాడు. కన్హేరి గుహాలయాలు నిర్మించాడు. మాళ్వాను జయించిన తొలి శాతవాహన చక్రవర్తి ఇతడే.

## మొదటి శాతకర్ణి

తొలి శాతవాహన చక్రవర్తుల్లో గొప్పవాడు మొదటి శాతకర్ణి. ఇతడి విజయాలను తెలుపుతూ ఇతడి భార్య దేవి నాగానిక నానాఘాట్ శాసనాన్ని వేయించింది. రెండు అశ్వమేధ

యాగాలు, ఒక రాజసూయ యాగం చేసిన శాతవాహన రాజు ఇతడే. మొదటి శాతకర్ణికి దక్షిణాపథపతి, అప్రతిహతచక్రబిరుదులున్నాయి. కళింగ పాలకుడు ఖారవేలుడు ఇతడిని ఓడించినట్లు హతిగుంఫా, గుంటుపల్లి శాసనాలు పేర్కొంటున్నాయి. మొదటి శాతకర్ణిని పుష్యమిత్ర శుంగునికి సమకాలీనుడిగా పేర్కొంటారు. శ్రీముఖుడు, మొదటి శాతకర్ణి నాణేలపై ఉజ్జయిని ముద్ర ఉంది. మొదటి శాతకర్ణి తర్వాత పూర్ణోత్సుంగుడు అనే రాజు పాలనకు వచ్చాడు.

## రెండో శాతకర్ణి



ఆంధ్రదేశాన్ని అతి ఎక్కువకాలం అంటే 56 సంవత్సరాలు పాలించిన శాతవాహన చక్రవర్తి రెండో శాతకర్ణి. శక-శాతవాహన ఘర్షణలు ఇతడి కాలంలోనే ప్రారంభమయ్యాయి. ఇతడు మగధపై దండెత్తి సాంచీ స్తూప దక్షిణ ద్వారంపై శాసనం వేయించినట్లుగా యుగపురాణం పేర్కొంటుంది. ఇతడు పాటలీపుత్రాన్ని ఆక్రమించాడు. విదిశ, కళింగలను ఓడించాడు. ఇతడి కాలంనాటి శక-శాతవాహన ఘర్షణల గురించి పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ గ్రంథం వివరిస్తుంది. భిల్సా శాసనంలో పేర్కొన్న శాతవాహనరాజు రెండో శాతకర్ణే.

## మొదటి పులోమావి

కణ్వ చక్రవర్తి సుశర్మను చంపి మగధను ఆక్రమించిన శాతావాహన రాజు మొదటి పులోమావి. (కానీ పురాణాల ప్రకారం శ్రీముఖుడే సుశర్మను చంపి మగధను ఆక్రమించాడు). మొదటి పులోమావినే కుంతల శాతకర్ణి అని కొందరు చరిత్రకారులు పేర్కొన్నారు. అయితే కుంతల శాతకర్ణి తర్వాత మొదటి పులోమావి పాలకుడయ్యాడని మరికొంతమంది చరిత్రకారుల అభిప్రాయం.

## కుంతల శాతకర్ణి

కుంతల శాతకర్ణిని 13వ శాతవాహన చక్రవర్తిగా పేర్కొంటారు. ఇతడి ఆస్థానంలో

గుణాఢ్యుడు, శర్వవర్మ అనే పండితులు ఉండేవారు. గుణాఢ్యుడు పైశాచి ప్రాకృత భాషలో బృహత్‌కథను రచించగా, శర్వవర్మ సంస్కృత భాషలో కాతంత్ర వ్యాకరణం అనే గ్రంథాన్ని రచించాడు. సంస్కృత భాషకు ప్రాధాన్యం ఇచ్చిన తొలి శాతవాహన చక్రవర్తి కుంతల శాతకర్ణి. ఇతడికి సంస్కృత భాష నేర్పడానికే శర్మవర్మ కాతంత్ర వ్యాకరణంను రచించాడు. కుంతల శాతకర్ణి కరిర్త అనే కామక్రీడ ద్వారా భార్య మరణానికి కారకుడయ్యాడని ఏటుకూరి బలరామమూర్తి పేర్కొన్నారు. క్రీ.పూ.58లో శకులను ఓడించి ఉజ్జయినిని జయించి విక్రమ శకంప్రారంభించిన విక్రమాదిత్యుడే కుంతల శాతకర్ణి అని కాలకాచార్య కథానిక(జైన గ్రంథం) పేర్కొంటుంది.

### హాలుడు

శాతవాహన 17వ చక్రవర్తి హాలుడు. ఇతడు ప్రాకృత భాషలో గాథాసప్తశతి (సట్టసి) అనే గ్రంథాన్ని రచించాడు. ఇతడికి కవివత్సలుడు అనే బిరుదు ఉంది. హాలుడి వివాహం సింహళ రాకుమారితో సప్తగోదావరి (ద్రాక్షారామం)లో జరిగినట్లు కుతూహలుడు రచించిన లీలావతి పరిణయం గ్రంథం వివరిస్తుంది. ఇతడు క్రీ.శ.7 నుంచి 12 వరకు (5 సంవత్సరాలు) పాలన చేశాడు. రాధను గురించి ప్రస్తావించిన తొలి వాఙ్మయం గాథాసప్తశతి.

### గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.శ.75 - 110)

శాతవాహన చక్రవర్తులందరిలోకి గొప్పవాడు గౌతమీపుత్ర శాతకర్ణి. ఇతడి విజయాలను వివరిస్తూ తల్లి గౌతమీ బాలశ్రీ నాసిక్శాసనాలు వేయించింది. బాలశ్రీ నాసిక్ శాసనాన్ని తన మనుమడు వాసిష్ఠీపుత్ర పులోమావి 19వ పాలనా సంత్సరంలో వేయించింది. ఈ శాసనంలో గౌతమీపుత్ర శాతకర్ణిని ఆగమనిలయ, ఏకబ్రాహ్మణ, త్రిసముద్రతోయ పీతవాహన (త్రిసముద్రలోయ శాతవాహన), వర్ణాశ్రమ ధర్మోద్ధారక, క్షత్రియ దర్పమానమర్ధన లాంటి బిరుదులతో ప్రస్తావించారు. క్షహరాట పాలకుడు (శకరాజు) నహపాణుడిని ఓడించి 'క్షహరాట వంశ నిరవశేషకర' బిరుదు పొందాడు. నహపాణుడి నాణేలను పునర్ముద్రించాడు. వాటినే జోగల్తంబి నాణేలు అంటారు. నాసిక్ శాసనాన్ని శివస్వామి, మహాగుప్తులు రచించారు. గౌతమీపుత్ర శాతకర్ణికి బెనకటక స్వామి అనే బిరుదు కూడా ఉంది. ఇతడి కాలంలోనే

రాజధానిని ప్రతిష్ఠానపురానికి మార్చారని తెలుస్తోంది. రుద్రదాముని చేతిలో గౌతమీపుత్ర శాతకర్ణి ఓడిపోయినట్లుగా జునాగఢ్ శాసనం పేర్కొంటుంది. తల్లి పేరును తన పేరు ముందు పెట్టుకున్న తొలి శాతవాహన రాజు ఇతడే. ఇతడు 23వ శాతవాహన రాజు.

వాసిష్ఠీపుత్ర పులోమావి (రెండో పులోమావి)

గౌతమీపుత్ర శాతకర్ణి తర్వాత అతడి కుమారుడు రెండో పులోమావి 24వ శాతవాహన రాజుగా వచ్చాడు. నాసిక్ శాసనంలో
ఇతడిని దక్షిణా పథేశ్వరుడుగా పేర్కొనడమైంది. నవనగర స్వామి అనే బిరుదు కూడా ఉంది. ఇతడు వేయించిన అమరావతి శాసనంలోనే తొలి తెలుగు పదం నాగబు ఉంది. ఓడ గుర్తు ఉన్న నాణేలను ముద్రించిన తొలి శాతవాహన రాజు కూడా ఇతడే. ఇతడి 19వ పాలనా సంవత్సరంలోనే ఇతడి నానమ్మ గౌతమీ బాలాశ్రీ నాసిక్ శాసనాన్ని వేయించింది. ఈ శాసనాన్ని రచించినవారు శివస్వామి, మహాగుప్తులు. చస్తనుడు అనే పశ్చిమ క్షాత్రపురాజు (శకరాజు) రెండో పులోమావిని ఓడించి కథియవాడ్ ప్రాంతాన్ని
ఆక్రమించినట్లు అంధే శాసనం తెలియజేస్తుంది.

**యజ్ఞశ్రీ శాతకర్ణి :**

శాతవాహనులలో చివరి గొప్ప రాజు ఇతడే. ఇతని ఆస్థానంలోనే ఆచార్య నాగార్జునుడు ఉండేవాడు. నాగార్జున కొండ వద్ద నాగార్జునుని కోసం పారావతి విహారాన్ని నిర్మించాడు. బాణుడు తన హర్ష చరిత్రలో యజ్ఞశ్రీ శాతకర్ణిని "త్రిసముద్రాదీశ్వరుడు" అనే బిరుదుతో ప్రస్తావించాడు.

యజ్నశ్రీని పోసొండ సత్తాన్ గా వ్యవహరించారు

యజ్ఞశ్రీ అమరావతి స్తుపాన్ని నిర్మించి చలువరాయితో బుద్ధుని విగ్రహాన్ని నిర్మించాడు

ఇతను వేయించిన చినగంజాం శాసనంలో మోటుపల్లి రేవు ప్రస్తావన వుంది

## మూడో పులమావి:

ఇతను చివరి శాతవాహన చక్రవర్తి

ఇతని కాలంలోనే మ్యకదోని శాసనం వేసారు

## పాలనాంశాలు

శాతవాహనుల కాలంనాటి పాలనా విశేషాలను ఉన్నా ఘుర్ శాసనం వివరిస్తుంది. వీరు ఎక్కువగా మౌర్యుల పాలనా విధానాలనే అనుసరించారు.

కౌటిల్యుని అర్ధశాస్త్రం, మనుధర్మ శాస్త్రాల ఆధారంగా పాలన కొనసాగించారు. సప్తాంగ సిద్ధాంతాన్ని అనుసరించారు. పితృస్వామిక, వంశ పారంపర్య రాచరిక విధానాన్ని పాటించారు. శాతవాహనులు తమ రాజ్యాన్ని ఆహారాలు (రాష్ట్రాలు), విషయాలు (జిల్లాలు), గ్రామాలుగా విభజించారు. సామంతరాజ్యాలు కూడా వీరి ఆధీనంలో ఉండేవి. ఆహారానికి అధిపతి అమాత్యుడు. కేంద్రంలో రాజుకు పాలనలో సహాయపడటానికి మంత్రిమండలి, ఉద్యోగ బృందం ఉండేది. నాటి మంత్రిమండలినిరాజోద్యోగులు అనేవారు.

ప్రత్యేక కార్యనిర్వహణ కోసం నియమితులైన మంత్రులను మహామాత్యులు అని, రాజు సమక్షంలో పనిచేస్తూ రాజుకు సలహాలిచ్చే మంత్రులను రాజామాత్యులు అని, అధికార, అనధికార రహస్యాలను కాపాడే మంత్రులను విశ్వాసామాత్యులని పిలిచేవారు. రాష్ట్రాలు/ ఆహారాల పాలకులను అమాత్యులు అనేవారు. వస్తురూపంలో వచ్చే ఆదాయాన్ని భద్రపరిచే అధికారిని భండాగారికుడు అని, ద్రవ్యరూపంలో వచ్చే ఆదాయాన్ని భద్రపరిచే అధికారిని హేరణికుడు అని పిలిచేవారు. వీరే కాకుండా ప్రభుత్వ రికార్డులను భద్రపరిచే కార్యాలయ ఉద్యోగులుగా నిబంధనకార అక్షపటలిక (శ్రవణామాత్యులు) అనే ఉద్యోగులు ఉండేవారు. నాటి సామంత రాజ్యాల పాలకుల గురించి కార్లే, కన్హేరి శాసనాలు వివరిస్తున్నాయి. సామంత రాజులను మహారథి, మహాభోజక లాంటి బిరుదులతో ప్రస్తావించారు. విషయం (జిల్లా) అధిపతిని విషయపతి అని, గ్రామ అధిపతిని గ్రామిఖ/ గ్రామణి అని పిలిచేవారు. నగర

పాలనకు నిగమసభలు ఉండేవి.

ఈ నిగమసభలు ప్రముఖ వర్తక కేంద్రాలుగా పనిచేసేవి. నిగమ సభ సభ్యులైన పెద్దలను గాహపతులుఅనేవారు. గ్రామాల్లో మత వ్యవహారాలు చూసే అధికారిని మహా ఆర్యక అని పిలిచేవారు. సామంత రాజ్యాల్లో శాంతి భద్రతలు కాపాడే వ్యక్తిని మహాతలవరి అనేవారు. ఆహార పాలకులైన అమాత్యులకు వంశపారంపర్య హక్కులు లేవు. వారు బదిలీ అయ్యేవారు. మ్యాకదోని శాసనంలో పేర్కొన్న గౌల్మిక అనే పదం నాటి భూస్వాములు, సామంత రాజ్య పాలనాధికారులను సూచిస్తుంది.

### సైనిక పాలన

శాతవాహనుల సైనిక పాలన గురించి హతిగుంఫా శాసనం, అమరావతి శిల్ప ఫలకాలు, విదేశీ, దేశీయ సాహిత్యాలు వివరిస్తున్నాయి. హతిగుంఫా శాసనం నాటి చతురంగ బలగాల గురించి పేర్కొంటుంది. నాటి యుద్ధ వ్యూహ రచనను అమరావతి శిల్ప ఫలకం వివరిస్తుంది. యుద్ధసమయంలో పదాతిదళానికి పార్శ్వ భాగంలో అశ్వ, గజ దళాలు; పృష్ఠ భాగంలో ధనుష్క దళం ఉండేవని తెలుస్తోంది. నాటి తాత్కాలిక సైనిక శిబిరాల (camps) ను స్కంధావరాలు అని, సైన్యాగారాల (కంటోన్మెంట్ల)ను కటకాలు అని పిలిచేవారు. ఖారవేలుడు శాతవాహన రాజ్యంపై దండెత్తి వచ్చి పిథుండ నగరాన్ని ధ్వంసం చేసినట్లు హతిగుంఫా శాసనం వివరిస్తుంది.

### ఆర్థిక పరిస్థితులు

శాతవాహనులు వ్యవసాయ, వాణిజ్య పరిశ్రమల రంగాలను సమపాళ్లలో వృద్ధి చేయడం ద్వారా రాజ్య ఆర్థిక సౌష్ఠవాన్ని పెంపొందించారు. నాటి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. రాజ్యానికి ప్రధాన ఆదాయం భూమి శిస్తు. పంటలో 1/6వ వంతు భూమి శిస్తు (భాగ)గా వసూలు చేసేవారు. కారుకర అనే వృత్తి పన్నును వసూలు చేసేవారు.

### సాంఘిక పరిస్థితులు :

వీరి కాలంలో పితృస్వామిక, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వుండేది. వీరి కాలంలోనే ఆంధ్రదేశంలో

కులవ్యవస్థ ఆవిర్భవించింది.

| కులాలు, అవి సూచించే పనులు | | |
|---|---|---|
| ¤ రైతులు | - | హాలిక |
| ¤ సాలెవారు | - | కోలిక |
| ¤ కుమ్మరి | - | కులారులు |
| ¤ కంసాలులు (కంచు పనిచేసేవారు) | - | కసకారులు |
| ¤ స్వర్ణకారులు | - | సువనక |
| ¤ నూనె తీసేవారు | - | తిలపిసకులు |
| ¤ వడ్రంగులు | - | వధిక |
| ¤ ధాన్యం వ్యాపారులు | - | ధమనిక |
| ¤ సుగంధ ద్రవ్యాల తయారీ, అమ్మకం చేసేవారు | - | గధికులు |
| ¤ శిల్పులు | - | సెలవుగధులు |
| ¤ మేదర పనివారు | - | పసకారులు |
| ¤ వస్తువులకు మెరుగు పెట్టేవారు | - | తెసకారులు |

స్త్రీలు సతీసహగమనం, బాల్యవివాహాలు, బహుభార్యత్వం, వేశ్యావృత్తి లాంటి సాంఘిక దురాచారాలను ఎదుర్కొన్నప్పటికీ గౌరవస్థానాన్ని పొందిన సంఘటనలు వున్నాయి. నాగానిక, గౌతమీ బాలశ్రీ లాంటి వారు పాలకులుగా పనిచేసారు. ఆనాటి శాసనాలలో స్త్రీ ధనం గురించి పేర్కొనబడింది. అనులోమ, ప్రతిలోమ వివాహాలు అమల్లో ఉండేవి. అనులోమ వివాహం చేసుకున్న దంపతులకు జన్మించిన సంతానాన్ని ఉగ్ర సంతానం అని పిలిచేవారు.

## మత పరిస్థితులు

ఆనాటి కాలంలో వైదిక, జైన, బౌద్ధ మతాలను పాటించేవారు. తొలితరం శాతవాహనులు జైన మతాన్ని అవలంబించారు. తోలి శాతవాహన చక్రవర్తి ఐన శ్రీముఖుడు జైనుడని కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశిక రచన ద్వారా తెలుస్తుంది.

కొండా కుండనాచార్యుడు అనే జైన పండితుడు ఇతని కాలంలోనే జీవించాడు. ఇతను అనంతపురం జిల్లాలోని కొనకండ్ల వద్ద ఒక ఆశ్రమాన్ని నడిపి సమయసార అనే గ్రంథాన్ని రచించాడు. శాద్వాద తాంత్రిక సంప్రదాయం ప్రచారం చేసి శాద్వాద సింహ బిరుదు పొందాడు.

మొదటి శాతకర్ణి అశ్వమేధ, రాజసూయ యాగాలని నిర్వహించాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి ఆగమనిలయ, ఏకబ్రాహ్మణ లాంటి బిరుదుల ధరించాడు

పద్మనంద భట్టారకుడనే మరొక జైన మతాచార్యుడు నాడు జీవించాడు. కాలసూరి ప్రబంధం అనే గ్రంథం శాతవాహనుల కాలంనాటి జైనమతాన్ని గురించి వివరిస్తుంది. ఆచార్య నాగార్జునుడు మాధ్యమిక, శూన్యవాదాలను ప్రచారం చేశాడు (బౌద్ధ మతం). శంకరుడి మాయావాదానికి మార్గదర్శి ఆచార్య నాగార్జునుడే. ఈ విధంగా శాతవాహనుల కాలంలో జైన, బౌద్ధ, వైదిక మతాలను ఆదరించి, పరమత సహనాన్ని చూపారు.

## విద్య, సారస్వతాల అభివృద్ధి

శాతవాహనుల అధికార భాష ప్రాకృతం. నాడు ప్రజలు మాట్లాడేది దేశీభాష. కుంతల శాతకర్ణి కాలం నుంచి సంస్కృత భాషకు ప్రాధాన్యం లభించింది. మత్స్యపురాణంను యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంలో రచించారని పారిట్జర్ అనే పండితుడి అభిప్రాయం. నాటి శాసనాలు ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి. శాతవాహనుల కాలాన్ని ప్రాకృత భాషకు స్వర్ణయుగంగా వర్ణించారు.

| శాతవాహనుల కాలంలోని రచనలు | - | రచయితలు |
|---|---|---|
| ¤ గాథాసప్తశతి (ప్రాకృత భాషలో) | - | హాలుడు |
| ¤ బృహత్ కథ (పైశాచిక ప్రాకృత భాషలో) | - | గుణాఢ్యుడు |
| ¤ లీలావతి (ప్రాకృత భాషలో) | - | కుతూహలుడు |
| ¤ కాతంత్ర వ్యాకరణం (సంస్కృత భాషలో) | - | శర్వవర్మ |
| ¤ సుహృల్లేఖ, రససిద్ధాంతం/ రసమంజరి, ప్రజ్ఞా పారమిత శాస్త్ర, ఆరోగ్యమంజరి, రత్నావళి రాజపరి కథ (సంస్కృత భాషలో) | - | ఆచార్యనాగార్జునుడు |

రత్నావళి రాజపరికథ గ్రంథంలో శ్రేయోరాజ్య సిద్ధాంతాన్ని నాగార్జునుడు ప్రతిపాదించాడు. సుహృల్లేఖ గ్రంథాన్ని ప్రతి విద్యార్థి కంఠస్థం చేసేవాడని ఇత్సింగ్ అనే చైనా యాత్రికుడు పేర్కొన్నాడు. ఇండియన్ ఐన్‌స్టీన్‌గా, భారతీయ తర్కశాస్త్రానికి పితామహుడిగా నాగార్జునుడు పేరుగాంచాడు. వాత్సాయనకామసూత్రాలు శాతవాహనుల కాలంలోనే రాశారని చరిత్రకారుల అభిప్రాయం. ఇంకా నాటి గ్రంథాల్లో సోమదేవుడి కథాసరిత్సాగరం, బుద్ధస్వామి బృహత్ కథాశ్లోక సంగ్రహ, ప్రవరసేనుడి సేతుబంధం, జయవల్లభుడి వెజ్జలగ్గ లాంటివి ఉన్నాయి. ఆచార్య నాగార్జునుడు వేదలి అనే గ్రామానికి చెందినవాడని లంకావతార సూత్ర గ్రంథం తెలుపుతోంది. సోమదేవుడి కథాసరిత్సాగరం గ్రంథం ఆచార్య నాగార్జునుడు శాతవాహన యువరాజు చేతిలో మరణించినట్లు వివరిస్తోంది.

### వాస్తు, కళారంగాల అభివృద్ధి



శాతవాహనుల కాలంలో వాస్తుశిల్పం, చిత్రలేఖనం లాంటి కళారంగాలు ఎంతో అభివృద్ధి చెందాయి. అనేక స్తూప, చైత్య, విహారాలు, గుహాలయాలు నిర్మితమయ్యాయి. బుద్ధుడి శారీరక అవశేషాలపై నిర్మించిన పొడవాటి స్తంభాన్ని స్తూపం అంటారు. స్తూపాలు మూడు రకాలు. అవి (1)

ధాతుగర్భాలు (2) ఉద్దేశిక స్తూపాలు (3) పారిభోజకాలు. బుద్ధుడి శారీరక అవశేషాలపై నిర్మించిన వాటిని ధాతుగర్భాలు అంటారు. భట్టిప్రోలు, అమరావతి, జగ్గయ్యపేట, ఘంటశాల, శాలిహుండం లాంటివి ధాతుగర్భాలు. బుద్ధుడు ఉపయోగించిన వస్తువులపై నిర్మించిన వాటిని పారిభోజకాలు అంటారు. ధాతువులు/ వస్తువులు లేకుండా నిర్మించేవి ఉద్దేశిక స్తూపాలు. లింగాలమెట్టు (విశాఖ జిల్లా), గుంటుపల్లి (పశ్చిమ గోదావరి జిల్లా) ఉద్దేశిక స్తూపాలకు ఉదాహరణ. అమరావతి స్తూపంపై బుద్ధుడి జీవితానికి చెందిన పంచ కళ్యాణాలను (జననం, మహాభినిష్క్రమణం, సంబోధి, ధర్మచక్ర పరివర్తన, మహాపరి నిర్యాణం) చిత్రించారు.

బుద్ధుడి ప్రతిమలను ఉంచి పూజించే గృహాన్ని చైత్యం అంటారు. ఆంధ్రప్రదేశ్‌లో అతి ప్రాచీన చైత్యం గుంటుపల్లి. బౌద్ధ భిక్షువుల విశ్రాంతి గృహాలను విహారాలు అంటారు. స్తూపం, చైత్యం, విహారం ఒకేచోట ఉంటే దాన్ని ఆరామం అంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ బౌద్ధారామం నాగార్జున కొండ. అక్కడ ఒక స్తూపం, రెండు చైత్యాలు, మూడు విహారాలు ఉన్నాయి. విశాఖపట్నం జిల్లా శంకరంలో బౌద్ధ గుహాలయాలున్నాయి. ఆంధ్రదేశంలో 40 సంఘారామాలు ఉన్నాయని హుయాన్‌త్సాంగ్ (Huyantsang) పేర్కొన్నాడు.



యజ్ఞశ్రీశాతకర్ణి నాగార్జునకొండపై తొలిపించిన ఏడు అంతస్తుల విహారంలో 1500 గదులున్నాయని పాహియాన్ పేర్కొన్నాడు. అజంతా గుహల్లోని 9, 10, 12, 13 గుహలు వీరి కాలానికి చెందినవి. 8, 12, 13 గుహలు విహారాలు కాగా, 9, 10 గుహ చిత్రాలు. శాతవాహనుల కాలంనాటి అమరావతి శిల్పాలపై పెర్గుసన్ అనే చరిత్రకారుడు పరిశోధనలు చేశాడు. 1797లో కల్నల్ మెకంజీ అనే ఆంగ్లేయుడు అమరావతి స్తూపాన్ని కనుక్కున్నాడు. ధాన్యకటకం తూర్పున వజ్రపాణి ఆలయం ఉందని హుయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. అజంతా 10వ గుహలో ఉన్న శ్వేత గజ జాతక చిత్రం శాతవాహనుల కాలానిదే. అమరావతి శిల్పంలోనే నలగిరి ఏనుగును బుద్ధుడు శాంతింపజేస్తున్న దృశ్యం కనిపిస్తుంది. అమరావతి శిల్పం నగర జీవనాన్ని వివరించగా సాంచి, బార్హూత్ శిల్పాలు గ్రామీణ

జీవనవిధాన్ని వివరిస్తున్నాయి. స్త్రీ, పురుషులిద్దరూ జంటలుగా నాట్యం చేస్తున్న 12 దృశ్యాలు కార్లే గుహల్లో ఉన్నాయి. మెదక్ జిల్లాలోని కొండాపూర్‌లో శాతవాహనుల కాలంనాటి టంకశాల బయల్పడింది. బర్మాలోని ప్రోం స్తూప శిల్పాలు అమరావతి శైలిని పోలి ఉన్నాయి. జావాలోని బోరోబుదురు బౌద్ధ స్తూపం సంకరం/ లింగాలమెట్ట (విశాఖ జిల్లా) నమూనాలో నిర్మించారు. శాతవాహనుల అధికార చిహ్నం పంజా ఎత్తిన సింహం, సూర్యుడు.

# శాతవాహనులు చరిత్ర బిట్స్

₹₹₹₹₹₹₹₹₹₹₹₹₹₹GRK₹₹₹₹₹₹₹₹₹₹₹₹₹

1) ఆంధ్రులకు 30 ప్రధాన పట్టణాలు నగరాలు ఉన్నాయని చెప్పిందెవరు?
జ: ఇండికాలో-మెగస్తనీసు
2) శాతవాహన రాజ్యస్థాపకుడు ఎవరు?
జ: సిముఖుడు
3) మౌర్యులకు సామంతుడు ఎవరు?
జ: సిముఖుడు
4) శాతవాహనుల తొలి రాజధాని ఏది?
జ: కోటిలింగాల, కరీంనగర్ జిల్లా
5) కోటి లింగాలలో ఏ నాణేలు లభించాయి?
జ: సమగోప, గోభద్ర, నారాణ, కంవమసర నాణేలు
6) శాతవాహనులకు ఏ సామ్రాజ్యంతో వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి?
జ: రోమన్ సామ్రాజ్యం
7) శాతవాహనుల కాంలో ఏ విదేశీ నాణేలు లభించాయి?
జ: మస్తులాపూర్ లో రోమన్ నాణేలు (కరీంనగర్ జిల్లా)
8) కోటిలింగాల శాతవాహనుల రాజధాని అనడానికి ఆధారాలు ఏంటి?
జ: కరీంనగర్ జిల్లాలోని ధూళికట్ట, పెద్దబంకూర్, కోటిలింగాలలో నాణేలు, బౌద్ధస్తూపాలు బయటపడ్డాయి

9) శాతవాహనుల చరిత్రకు ఆధారమైన గ్రంథాలు ఏంటి?
జ: మత్స్యపురాణం – వాయుపురాణం
10) ఎంతమంది రాజులను ఆంధ్రభృత్యులు అన్నారు?
జ: 30 మంది
11) కాళిదాసు రచించిన రచనలు ఏంటి?
జ: మాళవికాగ్ని మిత్రము
12) హాలుడు రచనలు ఏంటి?
జ: గాధా సప్తశతి
13) సిముఖుని పేరుతో నాణేలు ఎక్కడ దొరికాయి?
జ: జోగల్తంబి, తరహాల, కోటిలింగాల (బిముఖ అని వాలిపై ఉన్నది)
14) మొత్తం ఎన్ని శాసనాలు బయటపడ్డాయి?
జ: 25 శాసనాలు
15) కోటి లింగాల దొరికిన నాణేలపై ఏమని రాసి ఉన్నది?
జ: బిముఖ
16) బిముఖ ఇంకా ఏ పేర్లతో పిలుస్తారు?
జ: శ్రీముఖ, సిముఖ
17) తొలి సారిగా శాసనాలు ముద్రించినది ఎవరు?
జ: కృష్ణుడు
18) బౌద్ధ బిక్షువులకు దేనిని అంకితం చేశాడు?
జ: నాసిక్ గుహ శాసనం
19) నాసిక్ ప్రాంత అధికారిగా ఎవరిని నియమించాడు?
జ: మహామాత్రను
20) సిముఖుడు కుమారుడు ఎవరు?
జ: మొదటి శాతకర్ణి

21) మొదటి శాతకర్ణి ఎవరిని పెళ్ళి చేసుకున్నాడు ?
జ: మరాఠ్ త్రణకెయిరో కుమార్తె దేవి నాగానికను
22) మొదటి శాతకర్ణి బిరుదు ఏంటి?
.జ: సామ్రాజ్యాధిపతి
23) మొదటి శాతకర్ణి ఏయే యాగాలు చేశాడు?
జ: రెండు అశ్వమేధ యాగాలు,రాజసూయ యాగం
24) మొదటి శాతకర్ణికి ఉన్న బిరుదులు ఏంటి ?
జ: సామ్రాట్, దక్షిణాపధపతి
25) గౌతమీ పుత్రశాతకర్ణి కంటే ముందు ఎవరు పరిపాలించారు?
జ: హాలుడు
26) హాలుడి రచనలు ఏవి ?
జ: గాధాసప్తశతి
27) హాలుడికి గల బిరుదులు ఏమిటి?
జ: కవి వత్సలుడు
28) శాతవాహన రాజుల్లో 23వ రాజు ఎవరు?
జ: గౌతమీపుత్రశాతకర్ణి
29) గౌతమీ పుత్ర శాతకర్ణికి గల బిరుదు ఏమిటి?
జ: క్షహరాట వంశ నిరవశేషకం (క్షహరాట వంశవిధ్వంసక)
30) గౌతమీ పుత్రశాతకర్ణికి బిరుదులు ఏమిటి.?
జ: ఏకబ్రహ్మణ, ఆగమ నిలయ, క్షత్రియ దర్పమాన. త్రిసముద్రతోయ పీతవాహన, శాత వామనకుల, యశ ప్రతిష్టాపనాకార
31) శాతవాహన రాజుల్లో చివరివాడెవరు ?
జ: యజ్ఞశ్రీ శాతకర్ణి
32) యజ్ఞశ్రీ శాతకర్ణి ఎవరిని ఆదరించాడు ?
జ: ఆచార్య నాగార్జునుడు
33) ఆచార్య నాగార్జునుని గౌరవార్థం ఇతను ఏమి

కట్టించాడు?
జ: శ్రీ పర్వతం దగ్గర ఓ మహా చైత్యం
34) ఆచార్య నాగార్జునుడు ఏ మతాన్ని ప్రచారం చేశాడు?
జ: మహాయాన బౌద్ధ మతం
35) రాజులు బిరుదులు ధరించే అలవాటు ఎవరి కాలంలో ప్రారంభం అయింది ?
.జ: శాతవాహనుల కాలంలో
36) గ్రామాధికారులను ఏమని పిలిచేవారు?
జ: గ్రామణి
37) శాతవాహనుల కాలంలో పట్టణాలను ఏమని అనేవారు?
జ: నిగమ
38) కులపెద్దలను ఏమని అనేవారు?
జ: గ్రహపతులు
39) శాతవాహనుల కాలంలో గ్రామపెద్దను ఏమంటారు?
జ: గుల్మిక
40) వ్యవసాయంలో నీటిని తోడడానికి ఏమి ఉండేవి?
జ: ఉదకయంత్రాలు
41) కులరికలు ఏమి చేసేవారు?
జ: కుండల తయారీ
42) కొలికలు ఏమి చేసేవారు?
జ: నేతపని
43) శాతవాహనుల స్వదేశీ, విదేశీ వాణిజ్యాన్ని గురించి ఎవరు రాసారు?
జ: టాలమీ తన గ్రంథమైన A Guide to Geography

44) శాతవాహనుల కాలంలో ఎక్కువగా ఉపయోగించిన నాణెం ఏంటి?
జ: కార్షపణ
45) హాలికులు ఎవరు?
జ: వ్యవసాయదారులు, రైతులు
46) శాతవాహనుల కాలంలో గధికులు అని ఎవరిని పిలిచేవారు ?
జ: సుగంధ ద్రవ్యం తయారుచేసేవారు
47) శాతవాహనుల ఆరాధ్యదేవతలు ఎవరు?
జ: ఇంద్రుడు, వరుణుడు, వాసుదేవుడు
48) సాహిత్యంలో ఏ భాషకు ప్రముఖ స్థానం ఉంది?
జ: ప్రాకృతిక భాషకు
49) ఆచార్య నాగార్జునుడు, ఆర్య దేవుడు తమ గ్రంధాలను ఏ భాషలో రాసారు?
జ: సంస్కృతం
50) శాతవాహనుల కాలంలో నిర్మించిన అత్యంత మనోహర స్థూపం ఏది?
జ: నల్గొండ జిల్లాలోని ఫణిగిరి

1) స్థూపాలు, డోమ్ కట్టడాలు ఎవరు ప్రవేశపెట్టారు?
జ: బౌద్ధులు
2) బౌద్ధ సన్యాసులు, సన్యాసినుల నివాస కేంద్రాలు లేదా విశ్రాంతి మందిరాలు ఏవి?
జ: విహారాలు
3) తెలంగాణలోని బౌద్ధస్థూపాలన్నీ ఏ స్థూపానికి నమూనాలు?
జ: సాంచి స్థూపం

4) శాతవాహనులు ఏ నాణేలు ముద్రించారు?
జ: సీసం, ప్లాటినం, రాగి, వెండి నాణేలు
5) గౌతమీ పుత్ర శాతకర్ణి, యజ్ఞశ్రీ శాతకర్ణిల వెండినాణేలు ఎక్కడ లభించాయి?
జ: కొల్హాపూర్, జుగల్తంబిల్లో
6) వెండినాణేలు, బంగారు నాణేలను ఏమని పిలిచేవారు?
జ: కార్షాపణాలు, సువర్ణాలు
7) శాతవాహనుల కాలంలో ఒక బంగారు నాణెం విలువ ఎంత?
జ: 35 వెండి నాణేలకు సమానం
8) గౌతమీ పుత్ర శాతకర్ణి కాలం నుంచి వెండి నాణేలపై ఏ భాషలుండేవి?
జ: ప్రాకృతం, దేశీ భాషలు
9) ఎవరు వర్ణ సంకరాన్ని నిరోధించారని నాసిక్ శాసనం తెలుపుతోంది?
జ: గౌతమీపుత్ర శాతకర్ణి
10) ఏ చర్మకారుడు కుటుంబంతో కలిసి వచ్చి అమరావతి స్థూపానికి పూర్ణకుంభం బహుకరించి శాసనం వేయించాడు?
జ: ఢిమిక
11) శాతవాహనుల కాలంలో ప్రత్యేక సౌకర్యాలు అనుభవించిన వారెవరు ?
జ: బ్రాహ్మణులు
12) క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు ఏమి చేసేవారు?
జ: పన్నుల వసూళ్లు (క్షత్రియులు), భూయజమానులు (వైశ్యులు) వీళ్లందరికీ సేవలు చేసేది :శూద్రులు

13) నృత్యకారిణులు ఏ పూతను వాడేవారు?
జ: ఆరదళం అనే పై పూతను వాడేవారు
14) గౌతమీపుత్ర శాతకర్ణి తో ఏ సాంప్రదాయం మొదలైంది ?
జ: తమ పేర్లకు తల్లుల పేర్లు ధరించే సాంప్రదాయం
15) అశోకుడి మనవడు జైన విహారన్ని ఎక్కడ నిర్మించారు?
జ: అమరావతి దగ్గర వడ్డెపోను కొండపై
16) అశోకుడి మనువడిని ఏమంటారు?
జ: జైన అశోకుడు
17) గుంటుపల్లి గుహలు ఎవరివి?
జ: జైనులవి
18) సుప్రసిద్ధ జైనాచార్యుడు కొండ కుందాచార్యుడు ఏ గ్రంథం రాశాడు?
జ: సమయ పారం
19) బౌద్ధులకు దానధర్మాలు చేసింది ఎవరు?
జ: గౌతమీపుత్ర శాతకర్ణి, అతని కుమారుడు పులోమావి
20) చైత్యకవాద శాఖ స్థాపకుడు ఎవరు?
జ: మహాదేవ భిక్షువు
21) ఎక్కడ గొప్ప విశ్వవిద్యాలయాలు ఉండేవి?
జ: నాగార్జునకొండ, ధాన్యకటకాల్లో
22) ఏ విశ్వవిద్యాలయం ఆధారంగానే లసాలోని విశ్వవిద్యాలయాన్ని నిర్మించారు?
జ: ధాన్యకటక విశ్వవిద్యాలయ నమూనా
23) కాతంత్ర వ్యాకరణం అనే సంస్కృత వ్యాకరణ గ్రంధాన్ని ఎవరు రచించారు?
జ: శర్వ వర్మ
24) భారత్ లో మొదటి పూర్తి సంస్కృత శాసనం

ఏది?
జ: శక రుద్రరాముడిది
25) బుద్ధుడి దేవాలయంఎక్కడ ఉన్నది?
జ: గుంటుపల్లిలో
26) ఆంధ్రదేశంలో ఎన్ని సంఘారావాలు ఉన్నాయి?
జ: 40
27) శ్రీపర్వతంపై ఎవరి విహారం నిర్మించారు?
జ: యజ్ఞశ్రీ శాతకర్ణి 7 అంతస్తుల విహారం
28) అమరావతి స్థూపాన్ని ఎవరు కనుగొన్నారు ?
జ: కల్నల్ మెకంజీ 1797లో
29) ఈ శిథిలాల్లోనే ఏ తెలుగు పదం ఉన్న రాతిఫలకం దొరికింది?
జ: నాగబు
30) కామర్దక వంశ స్థాపకుడు వాశిష్టపుత్ర పులోమావి సమకాలీనుడు అని తెలిపిన విదేశీ రచయిత ఎవరు?
జ: టాలమీ
31) మౌర్య సామ్రాజ్య పతనం తర్వాత శ్రీముఖుని నాయకత్వంలో శాతవాహనులు స్వతంత్రించారని తెలిపినది ఎవరు?
జ: V.N.స్మిత్
32) శాతవాహనుల తొలి రాజధాని ఏది?
జ: కోటిలింగాల
33) శాతవాహనుల జన్మస్థలం కర్నాటక అని పేర్కొన్నవారు ఎవరు?
జ: P.T. శ్రీనివాస అయ్యంగార్
34) శాతవాహనులు, ఆంధ్రులు ఒక్కరే అన్నవారు ఎవరు?
జ: R.G. భండార్కర్, V.N.స్మిత్ రాప్సన్

35) శాతవాహనుల జన్మస్థలం విదర్భ అని వాదించిన వారెవరు?
జ: V.V. మిరాశి
36) శ్రీముఖ శాతకర్ణి ఆంధ్ర జాతీయుడు అని పేర్కొన్న పురాణం ఏది?
జ: మత్స్య పురాణం
37) ఏ శాతవాహన రాజుకు చెందిన నాణేలు పుణె సమీపంలో లభించాయి?
జ: మొదటి శాతకర్ణి
38) ఆంధ్ర రాజులు సుశర్మను చంపి మగధను ఆక్రమిచినట్లు పేర్కొన్న పురాణం ఏది?
జ: మత్స్య పురాణం
39) నానాఘాట్ శాసనకర్త ఎవరు?
జ: నాగానిక
40) సహపాణుడి పునర్ముద్రిత నాణేలు ఎక్కడ లభించాయి?
జ: జోగ్ బి
41) సాంచీ స్థూపానికి దక్షిణ తోరణం నిర్మించిన రాజు ఎవరు?
జ: రెండో శాతకర్ణి
42) రెండో శాతకర్ణి శుంగుల రెండో రాజధాని విదిశను జయించాడని పేర్కొన్న గ్రంథం ఏది?
జ: గార్గి సంహిత
43) ఏ రాజు కాలంలో గౌతమీ బాలశ్రీ నాసిక్ శాసనం వేయించింది?
జ: వాశిష్టపుత్ర పులోమావి
44) తన పేరు మీద తొలిసారిగా శాసనాలు వేయించిన శాతవాహన రాజు ఎవరు?
జ: మొదటి పులోమావి

45) శ్రీముఖుడు మొదట ఆదరించిన మతం ఏది?
జ: జైనమతం
46) శాతవాహనుల కాలంలో జనపదాలు అంటే ఏమిటి?
జ: సామంత రాజ్యాలు
47) దానాలు ప్రారంభించిన రాజవంశం ఏది?
జ: శాతవాహనులు
48) చైత్యవలయాన్ని నిర్మించిన శాతవాహన చక్రవర్తి ఎవరు?
జ: యజ్ఞశ్రీ శాతకర్ణి
49) శాతవాహనుల కాలంలో గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉన్నాయిని తెలిపే గ్రంధం ఏది?
జ: గాధాసప్తశతి
50) శాతవాహన వంశంలో అతి గొప్పరాజెవరు?
జ: గౌతమీపుత్ర శాతకర్ణి

1) సోమదేవ సూరి రచించిన కధా సరిత్సాగరం ప్రకారం శాతవాహన మూలపురుషుడు ఎవరు?
జ: శాతవాహనుడు
2) శాతవాహనుల కాలంలో రాష్ట్రాలను ఏ పేర్లతో పిలిచేవారు?
జ: ఆహారము
3) నిగమ సభల గురించి వివరిస్తున్న శాసనం ఏది?
జ: భట్టిప్రోలు
4) శాతవాహన రాజ్యానికి ప్రధాన ఆదాయ వనరు ఏమిటి?

జ: భూమిశిస్తు
5) నాణేలపై ఉజ్జయిని చిహ్నాన్ని ముద్రించిన రాజు ఎవరు?
జ: మొదటి శాతకర్ణి
6) శాతవాహనుల కాలంలో శ్రేణులు అంటే ఏమిటి?
జ: వృత్తిసంఘాలు
7) సంస్కృతాన్ని రాజభాషగా చేసుకున్న రాజు ఎవరు?
జ: కుంతల శాతకర్ణి
8) శాతవాహనుల రాజభాషఏది?
జ: ప్రాకృతం
9) శాతవాహనుల కాలంలో నౌకావాణిజ్యాన్ని ప్రోత్సహించినట్టు తెలిపే శాసనం ఏది?
జ: గుంటుపల్లి
10) శాతవాహనుల శాసనాలన్నీ ఏ బాషలో, ఏ లిపిలో ఉన్నాయి?
జ: ప్రాకృత భాషలో, బ్రాహ్మి లిపిలో
11) క్రీ.శ.78లో శాతవాహన శకాన్ని ప్రారంభించింది ఎవరు?
జ: గౌతమీపుత్ర శాతకర్ణి
12) శాతవాహనుల కాలంలో ప్రసిద్ధి చెందిన కుంద కుందనాచార్యుడు ఏ మతానికి చెందినవాడు?
జ: జైనమతం
13) శాతవాహనుల కాలంలో విదేశీ వాణిజ్యాన్ని నిర్వహించిన వర్తకులు ఎవరు?
జ: స్ధారవాహులు
14) ఏ శాతవాహన రాజు కాలంలో భాగవత మతం దక్షిణ భారతదేశానికి విస్తరించినది?
జ: మొదటి కృష్ణుడు

15) నాసిక్ కన్హేరి గుహలను బౌద్ధ మతస్థులకు దానం చేసిన రాజు?
జ: కృష్ణుడు
16) శాతవాహనుల కాలంలో వృత్తి పన్నును ఏమంటారు ?
జ: కారుకర
17) ఆచార్య నాగార్జునుడు రచించిన గ్రంధాలు ఏమిటి?
జ: ఆరోగ్య మంజరి, ప్రజ్ఞాపారమిత, మాధ్యమిక కారిక
18) బెణకటక స్వామి అనే బిరుదు గల శాతవాహన రాజు ఎవరు?
జ: గౌతమీపుత్ర శాతకర్ణి
19) బౌద్ధ మతస్థుల కోసం నాగానిక తొలిపించిన గుహాలు ఏవి?
జ: నానాఘాట్
20) కార్లే గుహాలను మహా సాంఘిక బౌద్ధశాఖకు దానం చేసిన రాజు ఎవరు?
జ: రెండో పులోమావి
21) శాతవాహనుల కాలంలో వడ్డీరేటు ఎంత?
జ: 12శాతం
22) అజంతా గుహల్లోని 9,10 గుహాలు ఏ యుగానికి చెందినవి?
జ: శాతవాహనులు
23) ప్రముఖ బౌద్ధక్షేత్రంగా విలసిల్లిన శాతవాహనుల రేవు పట్టణం ఏది?
జ: ఘంటసాల
24) గాధాసప్తశతిని పోలిన గ్రంథం వజ్జలగ్గను రచించింది ఎవరు?

జ: జయవల్లభ
25) శాతవాహనుల కాలంలో బౌద్ధ స్థూపాలను వేటితో నిర్మించారు?
జ: ఇటుకలు
26) శాతవాహనుల కాలంలో రాతితో తొలిచిన చైత్యం ఎక్కడ ఉన్నది?
జ: గుంటుపల్లి
27) శ్రీపర్వతం దగ్గర శైల మండపాలు నిర్మించిన రాజు ఎవరు?
జ: యజ్ఞశ్రీ శాతకర్ణి
28) శాతవాహనుల కాలానికి సంబంధించిన రోమ్ దేశ నాణేలు ఏ ప్రాంతంలో లభించాయి?
జ: కొండాపూర్
29) బృహత్కథను గుణాఢ్యుడు ఏ భాషలో రచించాడు?
జ: పైశాచీ భాష
30) శాతవాహన కాలంలో ఒక సువర్ణ (బంగారు) నాణేనికి ఎన్ని కార్షపణాలు(వెండి)?
జ: 1 : 35 (ఒక బంగారు నాణేనికి 35 కార్షపణాలు)
31) శాతవాహనులు ఎప్పటి నుంచి ఎప్పటిదాకా పాలించారు?
జ: క్రీ.పూ.230 నుంచి క్రీ.శ.223 వరకు
32) ప్రాచీన నాణేలు ఎక్కడ లభించాయి?
జ: మస్కీ, గాజులబండ, కొండాపూర్, వరంగల్ దగ్గర్లో సాద్వహన అనే ప్రాచీన నాణేలు లభించాయి
33) శాతవాహన వంశ మూలపురుషుడు ఎవరు?
జ: సాద్వహనుడు
34) శ్రీముఖుడు ఎవరి సామంతరాజు?
జ: మౌర్యచక్రవర్తి అశోకుడి సామంతరాజు

35) శ్రీముఖుడు మొదట ఎక్కడ పరిపాలించాడు?
జ: కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల ప్రాంతాన్ని
36) శాతవాహనులలో గొప్పవాడు ఎవరు?
జ: మొదటి శాతకర్ణి
37) మొదటి శాతకర్ణి కుమారుడు ఎవరు ?
జ: పూర్ణోత్సంగుడు
38) ఎవరి దండయాత్ర వలన శాతవాహన రాజ్యానికి ఆర్థికంగా నష్టం వాటిల్లింది?
జ: భారవేలుడి
39) రెండో శాతకర్ణి రాజ్యాన్ని ఎన్ని సంవత్సరాలు పరిపాలించాు?
జ: 56 సంవత్సరాలు
40) రెండో శాతకర్ణి బిరుదు ఏమిటి?
జ: రాజన్యశ్రీ శాతకర్ణి
41) కుంతల శాతకర్ణి ఆస్థానంలో ఉన్న కవులెవరు?
జ: గుణాఢ్యుడు, శర్వ వర్మ
42) పంచతంత్రాన్ని ఎవరు రాసారు?
జ: గుణాఢ్యుడి బృహత్కధ ఆధారంగా విష్ణుశర్మ
43) మగధను ఎవరు ఆక్రమించారు?
జ: మొదటి పులోమావి
44) హాలుడికి గల బిరుదు ఏమిటి?
జ: కవివత్సలుడు
45) హాలుడు రచించిన గ్రంధం ఏమిటి?
జ: గాధాసప్తశతి
46) హలుడి కీర్తి ప్రతిష్టలను ఏవి తెలుపుతాయి?
జ: అభిదాన చింతామణి, లీలావతి కావ్యం, దేశీనామ మాలాది గ్రంధాలు
47) గౌతమీపుత్రశాతకర్ణి తల్లి ఎవరు?
జ: బాలశ్రీ

48) నాసిక్ శాసనాన్ని ఎవరు వేయించారు
జ: గౌతమీపుత్రశాతకర్ణి తల్లి బాలశ్రీ
49) గౌతమీపుత్రశాతకర్ణి ఎవరిని ఓడించాడు?
జ: క్షహరాట వంశీయుడైన నహపాణుడిని
50) ఇతడి రధశ్వాలు ఎన్ని సముద్రాల నీళ్లు తాగేవని ప్రతీతి?
జ: మూడు సముద్రాల
51) గౌతమీ పుత్ర ఏ స్తూపానికి తోరణాలను చెక్కించాడు.
జ: సాంచీ స్థూపానికి
52) రెండో పులోమావి బిరుదు ఏమిటి?
జ: దక్షిణా పధేశ్వరుడు, నవనగర స్వామి
53) రెండో పులోమావి ఎవరికి సమకాలికుడు?
జ: హిప్పా కురన్ పాలకుడైన కర్ధముక చష్టనుడు
54) శాతవాహనరాజుల్లో చివరివాడెవడు?
జ: యజ్ఞశ్రీ శాతకర్ణి
55) యజ్ఞశ్రీ శాసనాలు ఎక్కడ లభించాయి?
జ) నాసిక్, కన్హేరి, చిన గంజాం
56) మత్స్యపురాణాన్ని ఎవరి కాలంలో రచించారు?
జ: యజ్నశ్రీశాతకర్ణి
57) ఆచార్య నాగార్జునుడు యజ్నశ్రీ కోసం ఏమి రచించాడు?
జ: సుహ్రలేఖను

GRK

TEACHER

# శాతవాహనులు

1). ప్రాచీన కాల మూలాధారాలను తెలుగువారిని గురించి ప్రస్తావించినది ?

జ: ఐతరేయ బ్రాహ్మణం

2). ఆంధ్రులు మౌర్య సామ్రాజ్యం లోని వారిని అశోకుడు ఈ శాసనం వివరించింది ?

జ: 13వ శిలాశాసనం

3). ఆంధ్ర శబ్దాన్ని భాషాపరమైనదిగా మొదటిసారిగా ఎపుడు గుర్తించారు ?

జ: నందంపూడి శాసనంలో

4). శాతవాహన రాజ్య స్థాపకుడు ఎవరు ?

జ: శ్రీముఖుడు

5). ఆంధ్రులు పట్టణాలు సైనిక బలగాలు గురించి తెలిపిన గ్రీకు రాయబారి ఎవరు ?

జ: మెగస్తనీస్

6). ఇటీవల కోటిలింగాలలో లభించిన నాణేలు ఎవరికి చెందినవి ?

జ: శ్రీముఖుడు

7). శాతవాహనులు హలుడు సంఖ్య ఎంత ?

జ: 17

8). కవి వత్సలుడు అని ఎవరిని అంటారు ?

జ: హలుడు

9). శ్రీ పర్వతం పై పారావత విహారాన్ని ఎవరి కోసం నిర్మించారు ?

జ: ఆచార్య నాగార్జునుడు

10). సుహృల్లేఖ గ్రంథ రచయిత ఎవరు ?

జ: నాగార్జునుడు

11). మ్యాకదొని శాసనం ఎక్కడ లభించింది ?

జ: బళ్లారి

12). లేఖకుడు అనే ఉద్యోగి విధి ఏమిటి ?

జ: రాజా పత్రాలను భద్రపరచటం

13). పట్టణ పాలన నిర్వహించే నిగమ సభల ప్రస్తావన ఎక్కడ ఉంది ?

జ: భట్టిప్రోలు శాసనం

14). గుమిక అంటే ?

జ: గ్రామ అధికారి

15). గహపతులు అంటే ?

జ: నిగమ సభల సభ్యులు

16). తెరచాప స్తంభాలున్న నాణేలు ఎవరివి ?

జ: శాతవాహనులు

17). శాతవాహనుల నాణేలు తయారీ కేంద్రం ఎక్కడ లభించింది ?

జ: కొండాపూర్

18). శాతవాహనులు నాణేలు ఏ లిపిలో ఉన్నవి ?

జ: బ్రహ్మీ

19). సార్థవాహకులు అంటే ?

జ: విదేశాలలో వర్తకం చేసేవారు

20). తమ పేర్లతో పాటు మాతృనామాలను ఏ రాజులు ధరించారు ?

జ: శాతవాహనులు

21). శాతవాహనుల నాణేలు ప్రాచీనమైనవి ఏ లోహంతో తయారు చేశారు ?

జ: సీసం

22). జోగుల్తంబి తరహా నాణేలు ఎవరివి ?

జ: శాతవాహనులు

23). శాతవాహనులు ఎవరు ?

జ: బ్రాహ్మణులు

24). హిందూమతంలోని ఏ శాఖను ప్రజలు ఆదరించారు?

జ: పౌరాణిక

25). ఆంధ్ర దేశంలో తొలి శివలింగం ఎక్కడ లభించింది?

జ: గుడిమల్లం

26). సమయసారం గ్రంథ రచయిత ఎవరు ?

జ: కొండ కుందా చార్యుడు

27). కరీంనగర్ జిల్లా లో మునుల గుట్ట ఏ మతానికి చెందినది ?

జ: జైనమతం

28). దక్షిణ పదంలోని తొలి బౌద్ధ గుహలు ఎవరి కాలానికి చెందినవి ?

జ: శాతవాహనులు

29). పూర్వ శైల, అపరశైవ అనే బౌద్ధ మత శాఖల వారు ఆంధ్రదేశంలో అక్కడ నివసించే వారు ?

జ: నాగార్జునకొండ

30). ఆంధ్రదేశంలో రాతిని తొలిచి నిర్మించిన ఏకైక గుహాఆలయం ఎక్కడ ఉంది ?

జ: గుంటుపల్లి

31). అమరావతీ స్తూపానికి ప్రాకారాన్ని నిర్మించినవారు?

జ: ఆచార్య నాగార్జునుడు

32). శాతవాహన అధికార భాష ఏది ?

జ: ప్రాకృతం

33). శాతవాహనులు ఆంధ్ర బృత్యులు అని పేర్కొన్నవారు?

జ: భండార్కర్

34). అస్మిక రాజైన శాతకర్ణి చేతిలో కళింగ ప్రభువు ఖారవేలుడు పరాజితుడైన తెలిపే జాతక సాహిత్యం ఏది?

జ: చుళ్లకళింగ జాతకం

35). హాలికులు అంటే ఎవరు ?

జ: వ్యవసాయ దారులు

36). సాంచి స్తూప దక్షిణ ద్వారం పై శాసనం
చెక్కించింది ఎవరు ?

జ: వశిష్ట పుత్ర ఆనందుడు

37). బృహత్కథ రచయిత ఎవరు ?

జ: గుణాఢ్యుడు

38). శాతవాహన కాలం నాటి కుటుంబ వ్యవస్థ ?

జ: పితృస్వామ్య వ్యవస్థ

39). నాణేఘాట్ శాసనాన్ని వేయించింది ఎవరు ?

జ: నాగనిక

40). నాసిక్ శాసనం ఎవరి గొప్పతనాన్ని
తెలియజేస్తుంది?

జ: గౌతమీపుత్ర శాతకర్ణి

41). రజ్జువాహకులు అంటే ఎవరు ?

జ: భూమిని కొలిచేవారు

42). మధ్యప్రదేశ్లోని జోగులు తంబి వద్ద దొరికిన నాణేలు ఎవరివి ?

జ: గౌతమీపుత్ర శాతకర్ణి

43). గాధా సప్తశతి గ్రంథ రచయిత ఎవరు ?

జ: హాలుడు

44). శాతవాహనులు శాసనాలు వేసేటప్పుడు ఎవరికి నమస్కారాలు తెలిపేవారు ?

జ: అష్ట దిక్పాలక వైదిక దేవతలకు

45). గాధాసప్తసతి గ్రంథ రచన ఏ దేవుడు స్తుతితో మొదలయింది ?

జ: శివ స్తోత్రం

# శాతవాహనుల పరిపాలనా వ్యవస్థ బిట్స్ 22.04.19

1. శాతవాహనులు తమ పాలనావిధానానికి ఆధారంగా తీసుకున్నవి?

i) మౌర్యుల పాలనాంశాలు

ii) మానవ ధర్మశాస్త్రం (మనుస్మృతి)

iii) కౌటిల్యుని అర్థశాస్త్రం

iv) మత్స్య పురాణం

1) i,iv

2) i,ii,iv

3) i,ii,iii

4) పైవన్నీ

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

2. శాతవాహన పరిపాలనా విధాన లక్షణం కానిది ?

i) కేంద్రీకృత పరిపాలన

ii) భూదానాలు, గ్రామదానాలు

iii) వీరి పాలన సైనిక ఆధిపత్యం, భూస్వామ్యయుతం

iv) యుద్ధాలు, క్రతువులు

v) వ్యవసాయ మిగులు ఉత్పత్తిని ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగించారు

vi) పన్నులు స్వల్పం

1) i,iii,vi

2) ii,iv,v,vi

3) i,v,vi

4) iii,v,vi

- సమాధానం: 3

3.'శాతవాహనుల పాలన కేంద్రీకృతం కాదు'.

పై వ్యాఖ్యకు సంబంధించి ఈ కింది వాటిలో సరైనది ?

i) సామంతులు స్వపరిపాలనాధికారాన్ని కలిగి ఉన్నారు

ii) గ్రామధికారులు ఇష్టానుసారం తమ అధికారాన్ని చెలాయించేవారు

iii) సామంతులకు స్వంతంత్రంగా నాణాలను ముద్రించే అధికారం ఉండేది

iv) ప్రాచీన భారతదేశంలో శాతవాహనులతో సహా రాజుకు చట్టాలు చేసే అధికారం లేదు

1) i,iii

2) ii,iii,iv

3) i,iv

4) i,ii,iii,iv

- సమాధానం: 4

4. కింది వాటిలో సరైనది ?

«i) ధర్మశాస్త్ర సమ్మతమైన రాచరికం శాతవాహన రాజ్యాంగానికి మూలం

ii) శాతవాహనులు వంశపారంపర్య రాజరిక విధానాన్ని కొనసాగించారు

iii) రాజుకు సంతానం లేకపోతే అతని సోదరులు రాజ్యపీఠం అలంకరించడానికి అర్హులు

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

iv) రాజకుమారుడు బాలుడైతే అతనికి యుక్తవయసు వచ్చేవరకు రాజ సోదరుడు కానీ, రాజకుమారుని తల్లి కానీ పరిపాలనా బాధ్యతలు నిర్వహించేవారు

1) i,ii

2) iii,iv

3) i,ii,iii

4) పైవన్నీ

- సమాధానం: 4

5. కింది వాటిలో సరైనది ?

i) శ్రీముఖుని తదుపరి శాతకర్ణి -ఐ చిన్నవాడు కావడంతో తమ్ముడు కృష్ణుడు (కన్హ) రాజ్యపాలనా బాధ్యతలు స్వీకరించాడు

ii) శాతకర్ణి - ఐ మరణానంతరం వేదసిరి / పూర్ణోత్సుంగుడు బాలుడగుటచే తల్లి నాగానిక పాలనాబాధ్యతలు చేపట్టినట్టు నానాఘట్ శాసనం తెలుపుతోంది

iii) రాజ బాల్యంలోనే సింహాసనం అధిష్టించిన సందర్భంలో రాజమాత పరిపాలనా వ్యవహారాలను రాజ పేరుతో కొనసాగించేవారు. బాలశ్రీ నాసిక్ శాసనం ఈ విషయాన్ని ధృవపరుస్తోంది.

1) i,iii

2) i,ii

3) ii,iii

4) i,ii,iii

విద్యా-విజ్ఞాన-సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEUOrr7Jhu...GW

- సమాధానం: 2

౬. శాతవాహన రాజులు ధరించిన మాతృనామ సంజ్ఞల (Metronymics) వల్ల, వారికి రాజ్యం తల్లి నుంచి సంక్రమించేదని, వీరు 'మాతృస్వామ్య' (Matrilineal) విధానంతో కూడిన సాంఘిక సంప్రదాయం కలిగినవారని పేర్కొన్న చరిత్రకారుడు / చరిత్రకారులు ?

1) ఆ..ఔ.హనుమంతరావు

2) సతీష్ చంద్ర

3) ఖ..శర్మ

4) 1,2,3

- సమాధానం: 3

విజ్ఞాన వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

7. i) శాతవాహన నామం శాతవాహనుడనే రాజు ద్వారా వచ్చింది

ii) గౌతమిపుత్రశాతకర్ణి 'కులపురుష పరంపరాగత...' పొందినాడని బాలశ్రీ వర్ణించింది

iii) మాతృనామ సంజ్ఞలు గౌతమిపుత్ర శాతకర్ణికి పూర్వం లేవు

iv) కేవలం ఇద్దరి రాణుల పేర్లు మాత్రమే మాతృనామసంజ్ఞల ద్వారా తెలుస్తున్నవి

పై వాక్యాలాధారంగా శాతవాహనుల రాజరికం ?

1) పితృస్వామ్యం (patrilineal)

2) మాతృస్వామ్యం (matrilineal)

3) పితృ లేదా మాతృ స్వామ్యం

4) చెప్పలేము

- సమాధానం: 1

**8. కౌటిల్యుని అర్థశాస్త్రంలో పేర్కొన్న అభిగామిక లక్షణాలనే శాతవాహనుల కాలం నాటి ఏ శాసనంలో స్ఫురద్రూపి, ఆరోగ్యం, దేహధారుడ్యం కలవాడు, ఉన్నత వంశంలో జన్మించిన వాడుగా గౌతమిపుత్ర శాతకర్ణిని గురించి తెలిపింది ?**

1) నాసిక్ శాసనం

2) నాసిక్ప్రశస్తి

3) కార్లే శాసనం

4) జున్నార్ శాసనం

- సమాధానం: 2

**9. నాభాగ, నహుష, జనమేజయ, సగర, యయాతి, రామ, అంబరీషుల వంటి చక్రవర్తులతో సమానమైన తేజస్సు, సమానపరాక్రమం, ధార్మికత కలిగినవానిగా ఎవరి వ్యక్తిత్వాన్ని బాలశ్రీ నాసిక్ ప్రశస్తిలో వర్ణించింది ?**

1) వాసిష్ఠిపుత్ర పులోమావి

2) యజ్ఞశ్రీశాతకర్ణి

3) గౌతమిపుత్ర శాతకర్ణి

4) ఎవరూకాదు

- సమాధానం: 3

**10. శాతవాహన రాజుల బిరుదులకు సంబంధించి కింది వాటిలో సరైనది ?**

**i) మౌర్యుల వలె నిరాడంబర రాజ బిరుదు**

https://t.me/joinchat/AAAAEdQrr7Jhup5fdmvGw

ii) రాజాధిరాజ, సామ్రాట్, ఏకరాట్ బిరుదులు

iii) గౌతమి బాలశ్రీ తన కొడుకును, మనవడిని 'మహారాజ' అని పిలిపించింది

iv) శాతవాహన శాసనాల్లో పాలకుడిని ఏకరీతిగా రాజని పిలవడం జరిగింది

1) i,iv

2) ii,iii,iv

3) i,iii,iv

4) పైవన్నీ

- సమాధానం: 3

11. రాజు దైవాంశ సంభూతుడని, విశ్వకర్మ అన్ని దేవుళ్ళ నుంచి వారి ముఖ్య లక్షణాలను గ్రహించి రాజును సృష్టిస్తాడని తెలిసే ధర్మశాస్త్ర వాఙ్మయాలు ?

విద్యా-విజ్ఞాన-సమాహారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhu...dmvGw

1) నారదస్మృతి

2) విష్ణుస్మృతి

3) బృహస్పతి స్మృతి

4) 1,2,3

- సమాధానం: 4

12. 'నా సుఖ దుఃఖాలు సామాన్యప్రజల కన్నా భిన్నం కాదన్న' శాతవాహనరాజు ?

1) యజ్ఞశ్రీశాతకర్ణి

2) వాసిష్ఠీపుత్ర పులోమావి

3) హాలుడు

4) గౌతమిపుత్రశాతకర్ణి

- సమాధానం: 4

13.'న్యాయవిరుద్ధమైన పన్నులనెన్నడూ విధించలేదు. బ్రాహ్మణులను సంతృప్తిపరచడమేగాక, అతి పేదవారి బాగుకోసం పాటుపడెను'. ఈ వ్యాఖ్య ఏ శాతవాహనరాజుకు సంబంధించినది ?

1) శాతకర్ణి - I

2) గౌతమిపుత్ర శాతకర్ణి

3) పులోమావి

4) యజ్ఞశ్రీశాతకర్ణి

- సమాధానం: 2

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

మంత్రిమండలి - ఉద్యోగులు

14. కింది వాటిలో సరైనది ?

i) అశోకుని శాసనాలు మహామాత్రులనే పేర ఒక ఉన్నతాధికార వర్గాన్ని పేర్కొంటున్నవి

ii) శాతవాహన రాజైన కృష్ణుని (కన్హ) కొలువులో ఒక మహామాత్రుడు ఉన్నట్టు నాసిక్ శాసనం తెలుపుతోంది

1) i

2) ii

3) i,ii

4) ఏదీకాదు

- సమాధానం: 3

15. జతపరచండి ?

మంత్రులు

i) విశ్వామాత్యులు

ii) రాజామాత్యులు

iii) మహామాత్యులు

iv) శ్రమణామాత్యులు / మహా ఆర్యక

iv) అమాత్య

అధికారం

a) రెవెన్యూ వ్యవహారాలు

b) మతసంస్థల అజమాయిషి

c)రాజు ఆంతరంగాక సలహాదారు

d) రాజాజ్ఞలను అమలు పరచడం

e) ఆహారాల పాలకుడు

1) i-a,ii-b,iii-c,iv-d,v-e

2) i-c,ii-d,iii-a,iv-b,v-e

3) i-c,ii-d,iii-b,iv-a,v-e

4) i-b,ii-a,iii-c,iv-d,v-e

- సమాధానం: 2

16. శకక్షాత్రపుల శాసనాలలో పేర్కొన్న 'మతిసచివ', 'కర్మసచివ' ల బాధ్యతలు ?

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

1) రాజాజ్ఞలను అమలుపరచడం, రాజ ఆంతరంగిక సలహాదారు

2) ఆహారాల అధిపతి, రాజాజ్ఞలను అమలుపరచడం

3) ఆర్థికమంత్రి, రక్షణ మంత్రి

4) రాజ ఆంతరంగిక సలహాదారు, రాజాజ్ఞలను అమలు పరచడం

- సమాధానం: 4

**17. జతపరచండి ?**

**శాతవాహన అధికారులు**

**i) భాండాగారికుడు**

**ii) హేరణికుడు**

**iii) లుఖకుడు**

**iv) ప్రతీహారుడు**

**హోదా / బాధ్యత**

**a) ఆంతరంగిక కార్యదర్శిగా రాజాజ్ఞల రచన (writer / clerk)**

**b) ప్రజలకు రాజదర్శనం / రాజభవన రక్షకుడు**

**c) వస్తు సముదాయ ఖజానా (controller of stores)**

**d) ధనాన్ని నిల్వ చేయడం (treasurer)**

1) i-a,ii-b,iii-c,iv-d

2) i-b,ii-a,iii-c,iv-d

3) i-c,ii-d,iii-a,iv-b

4) i-c,ii-d,iii-b,iv-a

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

18. i) నిబంధకార - రాచకార్యాలు పత్రాలలో రాసి భద్రపరిచే అధికారి (registrar of documents)

ii) పట్టికాపాలక - ఆర్కైవ్స డెరైక్టర్ (archives director)

iii) గణపక - గణకుడు (accountant)

iv) మహాతక - రాజభవనంలో గృహబాధ్యతలు నిర్వహించడం (chamberlain)

v) మహామాత్ర - అన్ని శాఖలకు పెద్ద (head of departments)

1) i,iii

2) ii,iv

3) iii,iv,v

4) పైవన్నీ

- సమాధానం: 4

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

19. కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలన్నీ పత్రాలలో రాసి భద్రపరిచే ఉద్యోగులను నిబంధకారులని అంటారు. తర్వాత కాలంలో వీరు నిర్వహించే శాఖని ఏమని పిలిచేవారు ?

1) అరవణ

2) కందాచార

3) అక్షపాలిక

4) అక్షపటలక

- సమాధానం: 4

**20. నాసిక్ గృహాలయాల్లో భటపాలిక వేయించిన శాసనం ప్రకారం ఆమె రాజమాత్యుడు, భండాగారికుడైన అణియతనకుని భార్యగా తెల్పుతోంది. దీని ప్రకారం ?**

1) శాతవాహనుల కాలంలో భండాగారికుడు మాత్రమే రాజమాత్యుడు

2) శాతవాహనుల కాలంలో అధికారులందరూ రాజమాత్యులనే అధికార వర్గానికి చెందినవారు

3) శాతవాహనుల కాలంలో రాజమాత్యులందరూ భండాగారిక వర్గానికి చెందుతారు

4) 1,2,3

- సమాధానం: 2

**సామ్రాజ్య విభజన - అధిపతులు**

విద్యా-ఉద్యోగ సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**21. నిశ్చితవాక్యం (A) : భారతదేశ ప్రాచీన చరిత్రలో శాతవాహనులు సామ్రాజ్యాల యుగానికి చెందినవారు**

**హేతువు (R) : మౌర్యసామ్రాజయం అస్తమించిన తర్వాత ప్రాచీన భారతదేశ చరిత్రలో అత్యంత విస్తీర్ణ సామ్రాజ్యాన్ని నెలకొల్పినవారు శాతవాహనులు.**

1) A సరైనది, R సరికానిది

2) A సరికానిది, R సరైనది

3) A,R లు సరికానివి

4) A,R లు సరైనవి

- సమాధానం: 4

22. i) శాతవాహన రాజులు దక్షిణపథపతులుగా వర్ణించుకున్నారు

ii) ఉచ్ఛదశలో శాతవాహన సామ్రాజ్యం ఉత్తరంగా వింధ్యపర్వతాలను దాటి కచ్, సురాష్ట్ర, మాళ్వ భూభాగాలను కూడా ఆక్రమించింది

iii) పాటలీపుత్రం వరకూ శాతవాహనులు విజృంభించారు

iv) శాతవాహన సామ్రాజ్యం ఆరావళి నుంచి నీలగిరుల వరకు కూడా ఒక దశలో విస్తరించింది

పై వాక్యాల ఆధారంగా కింది వాటిలో సరైనది ?

1) శాతవాహన సామ్రాజ్యం అరేబియా నుంచి బంగాళాఖాతం వరకు విస్తరించింది

2) అరేబియా, హిందూ సముద్రాల మధ్య ప్రాంతాల్లో శాతవాహన సామ్రాజ్యం విస్తరించింది

3) తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, ఉత్తరాన నర్మదా, దక్షిణాన కృష్ణా నదుల ప్రాంతాల్లో శాతవాహన సామ్రాజ్యం విస్తరించింది

4) ఉత్తరాన కాశ్మీర్ నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు శాతవాహన సామ్రాజ్యం విస్తరించింది

- సమాధానం: 3

విద్యా-ఉద్యోగ సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

23. శాతవాహనుల పరిపాలన, సాంఘిక, ఆర్థిక జీవన, మత, కళ, సాహిత్యాలపై వీరి ప్రభావం ఉంది ?

i) వైదిక రుషులు

ii) మౌర్యుల ఉన్నతాధికారులు

iii) బౌద్ధమత ప్రచారకులు

1) i

2) ii

3) ii,iii

4) i,ii,iii

- సమాధానం: 3

24. శాతవాహనుల కాలం నాటి సామంతులు ఎవరు ?

i) రాజు - వారి నామాలతో నాణాల ముద్రణ

ii) మహాభోజులు, మహారథిలు - పశ్చిమ, దక్కన్‌లను పాలించే వారసత్వ సామంతులు

iii) మహాసేనాపతి - కొందరు కేంద్రంలో శాఖల నియంత్రణ, మరికొందరు రాజ్య సరిహద్దు వద్ద

iv) అమాత్యులు - కేంద్రంలో రాజు దగ్గర ఉండేవారు

1) i,iii

2) ii,iii

3) i,ii,iii

4) పైవన్నీ

- సమాధానం: 3

25.కింది వాటిలో సరైనది ?

i) 'మహారథిక' అనేది ఒక బిరుదు కలిగిన సామంత ప్రభువులు. భూమిశిస్తు, ఇతర సుంకాల రూపంలో ఆదాయాన్ని వసూలు చేస్తూ, ఒక ప్రాదేశిక విభాగంపై ఆధిపత్యం కలిగి ఉంటారు

విద్యా-ఉద్యోగ-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup...vGw

ii) మహాభోజ అనేవారు మహారథికుల విధులను పోలి, వారికన్నా ఉన్నతులైనవారు

iii) కుర, చుటు, ఇక్ష్వాక వంశ శాతవాహన సామంతుల మాతృ సంజ్ఞలు ధరించారు

1) i

2) ii

3) i,ii,iii

4) ఏదీకాదు

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వారధి సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEHOrr7Jhup5...Gw

26. వాసిష్ఠీపుత్ర పులోమావి కాలం నాటి కార్లే గృహాశాసనం 'బఖళకీయు' డైన మహారథి వాసిష్ఠీపుత్ర సోమదేవుడు చేసిన ఒక దానాన్ని తెలుతోంది. దీని ప్రకారం---?

1) రాజ అనుమతి పొంది దానధర్మాలు చేశాడు

2) రాజ అనుమతి పొందకుండానే దానధర్మాలు చేశాడు

3) మంత్రులు ధృవీకరించాక రాజ అనుమతితో దానాన్ని చేశాడు

4) ఏదీకాదు

- సమాధానం: 2

27. శాతవాహనుల కాలంలో రాజులు కాకుండా స్వయంగా నాణాలను ముద్రించి విడుదల చేసినవారు ?

i) రాజప్రతినిధులు

ii) మహారథికులు

iii) మహాభోజకులు

iv) కురు, చుటు, ఇక్ష్వాక వంశాల వారు

1) i,iii

2) i,ii,iii

3) ii,iii,iv

4) i,ii,iii,iv

- సమాధానం: 4

28. జతపరచండి ?

ప్రాంతం

i) కొల్హాపురం

ii) మైసూర్

iii) విజయపురి

iv) మహారాష్ట్ర

శాతవాహనుల సామంతులు

a) ఇక్ష్వాకులు

b) కురవంశస్థులు

c) చుటు వంశస్థులు

d) మహారథిలు

1) i-c,ii-a,iii-b,iv-d

2) i-c,ii-b,iii-d,iv-a

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

3) i-b,ii-a,iii-c,iv-d

4) i-a,ii-b,iii-c,iv-d

- సమాధానం: 1

29.శాతవాహన రాజ్య విభాగాలను ఆరోహణ క్రమంలో అమర్చండి ?

i) నిగమం ii) ఆహారం iii) జనపథం iv) గ్రామం

1) i,ii,iii,iv

2) iv,i,iii,ii

3) iii,iv,i,ii

4) iii,ii,i,iv

- సమాధానం: 4

వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

30. శాతవాహనుల ప్రత్యక్ష పాలనలోనున్న రాజ్యాన్ని అనేక ఆహారాలు (ప్రావిన్స) గా విభజించారు. వాటి అధిపతి ?

1) మహామాత్రులు

2) అమాత్యులు

3) ఆహారధిపతి

4) మహాసేనాపతి

- సమాధానం: 2

31. ఆహారాల అధిపతులైన అమాత్యులకి సంబంధించి కింది వాటిలో సరైనది ?

i) భూదానాలు, గ్రామాలను రాజు అనుమతి లేనిదే ఇవ్వరాదు

ii) పదవి వంశపారంపర్యం

iii) బదిలీలు 5 సంవత్సరాలకొకసారి జరిగేవి

iv) తొలగించడానికి వీలులేదు

v) కేవలం 6 సంవత్సరాల వ్యవధిలో ముగ్గురు అమాత్యులను నియమించనట్లు గౌతమీపుత్ర శాతకర్ణి నాసిక్ శాసనం తెలుపుతోంది

1) i,ii

2) i,iii,iv

3) iii,iv

4) పైవన్నీ

- సమాధానం: 3

32. శాతవాహనుల శాసనాల్లో ఆహారాలుగా పిలువబడినవి ?

i) గోవర్ధన ii) సోపార iii) మామల iv) శాతవాహన

https://t.me/joinchat/AAAAAFdQrr7Jhup5fdmvGw

1) i,ii

2) i,iii,iv

3) iii,iv

4) పైవన్నీ

- సమాధానం: 4

33.శకులతోటి సంఘర్షణ వల్ల సరిహద్దు ప్రాంతాల రక్షణకు శాతవాహ నులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆప్రాంతాలను సైన్యాధిపతుల ఆధీనంలో ఉంచి వారికి సామంతాధికారాలు ఇచ్చినట్లు, ◌టి వారిని -------అనే పేరుతో పిలిచినట్లు మ్యాకదొని శాసనం తెల్పుతోంది.

1) గ్రామణి

2) గుల్మిక

3) అమాత్య

4) మహామాత్ర

- సమాధానం: 2

**34. మూడో పులోమావి మ్యాకదొని శాసనం ప్రకారం శాతవాహనుల ఆహారానికి మహాసేనాపతి ?**

1) ఖందనాగుడు

2) శివస్కంధ

3) ఖందవర్మ

4) ఖందశర్మ

- సమాధానం: 1

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**35. శాతవాహనుల గ్రామ పాలనకి సంబంధించి కింది వాటిలో సరైనది ?**

**i) చివరిపాలనా విభాగం**

**ii) అధిపతి గ్రామణి / గ్రామిన్**

**iii) గ్రామపరిధి 5 - 10 గ్రామాల వరకు ఉండేది**

**iv) స్వయం పరిపాలనాధికారం ఉండేది**

1) i,ii

2) ii,iii,iv

3) i,iii

4) i,ii,iii,iv

- సమాధానం: 4

36. గ్రామానికి అధిపతి 'గ్రామణి' అని, అతని అధికార దర్పాల గురించి తెలిపే గ్రంథం ?

1) కౌటిల్యుని అర్థశాస్త్రం

2) యోగసారం

3) నీతిసార

4) గాథాసప్తసతి

- సమాధానం: 4

విద్యా-జ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

9. ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర

37. శాతవాహనుల కాలం నాటి వాణిజ్య కేంద్రాల్లోని 'నిగమ' కు సంబంధించి కింది వాటిలో సరైనది ?

i) నగరాల్లో 'నిగమ' అనేవి పౌరసభలు

ii) పరిపాలనా బాధ్యతలు నిర్వహించేవి

iii) ఇవి వాణిజ్య సంఘాలు

iv) గృహపతులు (గృహపతి - కొన్ని రైతు గృహాలకు అధిపతి) కూడా సభ్యులుగా ఉండేవారు

v) సభలలో పౌరులు, వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించేవారు

1) i,ii

2) i,ii,iii

3) i,iii,iv,v

4) పైవన్నీ

- సమాధానం: 4

**న్యాయ, సైనిక విధానాలు**

**38. శాతవాహనుల కాలంలో నేరస్తులకు విధించే శిక్షల గురించి, స్మశానంలో నేరస్తులను వేశాడదీసే విషయాల గురించి తెలిపే గ్రంథం --------?**

1) గాథాసప్తసతి

2) కథాసరిత్సాగరం

3) బృహత్కథ

4) కాంత్ర వ్యాకరణం

- సమాధానం: 1

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

**39. 'బురుజు మీద ఉండే ఒక్క విలుకాడు నూరు మంది శత్రువులకు ఈడవుతారని, కోటలో ఆయుధాలు, ధనం, ధాన్యం, వాహన పశువులు, బ్రాహ్మణులు, వృత్తిపనివారు, శిల్పకుశలురు, పశుగ్రాసం, నీరు సమృద్ధిగా నిల్వచేయాలని' కోట ప్రాధాన్యాన్ని వివరించిన గ్రంథం?**

1) గాథాసప్తసతి

2) మనుధర్మ శాస్త్రం

3) నీతిసార

4) మత్స్య పురాణం

- సమాధానం: 2

40.ఖారవేలుని హాతిగుంఫ శాసనం, అమరావతి శిల్ప ఫలకాలు తెలిపేదేమిటి ?

1) యుద్ధ వ్యూహరచన, చతురంగబలాలు

2) చతురంగబలాలు, యుద్ధ వ్యూహరచన

3) యుద్ధ వ్యూహరచన, దిగ్విజయ యాత్రలు

4) సైనిక స్థావరాలు, ఆయుధాలు

- సమాధానం: 2

41. చతురంగ బలాలలో లేనిది ?

i) అశ్వదళం ii) గజసైన్యం iii) రథాలు iv) కాల్బలం v) పురచరిష్ణు vi) ఫిరంగిదళం

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQr[illegible]hup5fdmvGw

1) i,v

2) ii,vi

3) v,vi

4) iii,v,vi

- సమాధానం: 3

42. అమరావతి శిల్పాలలో కనిపించే ఆయుధాలు ?

i) విల్లు - అంబులు ii) కత్తి iii) బల్లెం iv) పరశువు

v) గద vi) డాలు vii) దృఢమైన కర్ర

1) i,ii,iii

2) iii,iv,v,vi

3) i,ii,iii,v,vi

4) పైవన్నీ

- సమాధానం: 4

**43. 'ముదుకుతల' అనే సేనాధిపతి (సేనాగోప) పేరు ఏ శాసనంలో కనిపిస్తోంది ?**

1) నాసిక్

2) కార్లే

3) అమరావతి

4) జున్నార్

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**44. కింది వాటిలో సరైనది ?**

**i) కటక: సైన్యాగారం (contonement)**

**ii) స్కంధావారం: తాత్కాలిక సైనిక శిబిరం (military camp)**

1) i

2) ii

3) i,ii

4) ఏదీకాదు

- సమాధానం: 3

ఆదాయం

45. శాతవాహనుల రాజ్యానికి ప్రధాన ఆదాయ మార్గమైన భూమిశిస్తు ఎంత ఉండేది ?

1) 1/2

2) 1/3

3) 1/4

4) 1/6

- సమాధానం: 4

46. కింది వాటిలో సరికానిది ?

i) రాజ్యంలో వ్యవసాయ భూమి అంతటికి రాజు స్వంతదారుడు

ii) రాజక్షేత్రం (రాజ కంఖేట) మాత్రమే రాజు స్వంతం

iii) రాజ క్షేత్రానికి వెలుపల భూదానం చేయవలసి వస్తే పొలాన్ని రాజు కొనేవాడు

iv) బ్రాహ్మణ, శ్రమణులకు భూదానాలిచ్చే సంప్రధాయం మలివేద కాలంలో ప్రారంభమైంది

v) గౌతమిపుత్ర శాతకర్ణి బౌద్ధ సన్యాసులకు భూములు దానంతోబాటు వాటి మీద పరిపాలన, ఆర్థిక సంబంధమైన హక్కులను కూడా ఇచ్చినట్టు నాసిక్ శాసనం తెల్పుతోంది.

1) ii,iii

2) i,iv

విద్యా-విజ్ఞాన-సమాచారం గ్రూప్

3) ii,v

4) i,iv,v

- సమాధానం: 2

**47. జతపరచండి ?**

i) దేయ, మేయ

ii) కారుకర

iii) భాగ

iv) భోగ

a) రహదారుల మీద సుంకాలు, వృత్తిపన్ను

b) పంటలో రాజుకు ఇవ్వవలసిన భాగం

c) సాధారణ గ్రామాల్లో వ్యవసాయదారులు పూర్తిగా భూమిపై యాజమాన్య హక్కులు కలిగి సాగుచేసి, వచ్చిన ఫలసాయంలో రాజుకివ్వవలసినది

d) ప్రభుత్వ భూముల్లో వ్యవసాయదారులు చెల్లించేది

విద్యా విజ్ఞాన-ఉద్యోగ సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

1) i-a,ii-b,iii-c,iv-d

2) i-b,ii-a,iii-d,iv-c

3) i-c,ii-b,iii-a,iv-d

4) i-d,ii-a,iii-c,iv-b

- సమాధానం: 2

**48. శాతవాహనుల కాలంలో దేయ, మేయలనగా ?**

1) ధాన్య, ధన రూపంలో చెల్లించే పన్నులు

2) ధన, ధాన్య రూపంలో చెల్లించే పన్నులు

3) వెట్టి, నిర్బంధ చాకిరి

4) యుద్ధ సమయంలో ప్రజలు రాజుకు చెల్లించే పన్నులు

- సమాధానం: 2

**49. శాతవాహను అనంతర రాజవంశాల శాసనాలు పేర్కొన్న అదియమనుస్స (ఆర్థిక మనుష్య) ఎవరు ?**

1) వర్తకం చేసేవ్యక్తి

2) నూతన జనావాసాలలో వ్యవసాయం చేసే వ్యక్తి

3) ఆర్థిక మంత్రి

4) ఉద్యోగి

- సమాధానం: 2

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**50. శాతవాహనుల కాలంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్నవి ?**

**i) పంటలు ii) వర్తకం iii) గనులు iv) ఉప్పుతయారీ**

1) i,ii

2) ii,iii

3) i,ii,iii

4) iii,iv

- సమాధానం: 4

## శాతవాహనుల చరిత్రకు ఆధారాలు, జన్మవాద సిద్ధాంతాలు-29.04.19

1. కింది వాటిలో శాతవాహనుల చరిత్ర రచనకు ప్రామాఖ్యత రీత్యా ఉపయోగపడే ఆధారాల సరైన క్రమం ?

i) స్వదేశీ, విదేశీ రచనలు ii) కట్టడాలు iii) నాణాలు iv) శాసనాలు

1) i, iv, iii, ii

2) iv, iii, ii, i

3) ii, i, iii, iv

4) iv, iii, i, ii

- సమాధానం: 4

విద్యా-ఉద్యోగ-పోటీ సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEyOrr7Jhup5FdmvGw

2. శాతవాహనుల చరిత్రకు సంబంధించని శాసనమేది?

i) నాసిక్, కార్లేలోని 24 ప్రాకృత శాసనాలు

ii) హాతిగుంఫా, గుంటుపల్లి శాసనాలు

iii) జునాగఢ్ శాసనం

iv) మట్టిపాడు శాసనం

1) i, iv

2) iii

3) iv

4) ii, iii

- సమాధానం: 3

3. తొలి, మలి శాతవాహనుల శాసనాలు లభించిన ప్రాంతాలు ?

i) నాసిక్ ii) కార్లే iii) కన్హేరి, చిన్నగంజాం iv) నానేఘాట్, కొడవలి

v) మ్యాకదొని, అమరావతి

1) i, ii, iii

2) iii, iv, v

3) i, iii, iv, v

4) i, ii, iii, iv, v

- సమాధానం: 4

4. జతపరచండి.

శాసనం సంబంధించిన రాజు

i) చిన్నగంజాం a) శాతకర్ణి

ii) కొడవలి b) చందసతి

iii) నాసిక్ c)గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి

iv) సాంచీ d) కృష్ణ

1) i- a, ii- b, iii- c, iv- d

2) i- a, ii- c, iii- d, iv- b

3) i- c, ii- b, iii- d, iv- a

4) i- c, ii- b, iii- a, iv- d

- సమాధానం: 3

5. కింది వ్యాక్యానాల్లో సరైనవి

(i) శాతవాహన శాసనాలు మహారాష్ట్రలో ఎక్కువగా ఆంధ్ర తక్కువగా లభించాయి.

(ii) శాతవాహన శాసనాలు ప్రాకృత భాషలో బ్ర హ్మిలిపితో ఉన్నాయి.

1) i సరైనది. ii సరికానిది

2) i, iiలు సరికానివి

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

3) i సరికానిది. ii సరైనది

4) i, iiలు సరైనవి.

- **సమాధానం: 4**

**6. శాతవాహనుల చరిత్రకు సంబంధించని సమకాలీన శాసనమేది ?**

1) ఉజ్జయిని క్షత్రపుల నాసిక్, కన్హేరి (రుషభదత్తుని) శాసనాలు

2) రుద్రదాముని జునాగఢ్ శాసనం

3) అత్తివర్మ గోరంట్ల శాసనం

4) ఖారవేలుని హాతిగుంఫా శాసనం

- **సమాధానం: 3**

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**7. జతపరచండి.**

**శాసనం**

**i) బాలశ్రీ నాసిక్ శాసనం**

**ii) రుద్రదాముని జునాగఢ్ శాసనం**

**iii) ఖారవేలుని హాతిగుంఫా శాసనం**

**iv) కృష్ణుని నాసిక్ శాసనం**

**తెలియజేసే అంశం**

**a) శాతకర్ణికి సమకాలీనం**

**b) తొలి శాతవాహనుల చరిత్ర**

**c) గౌతమిపుత్ర శాతకర్ణి కాలం నాటి దక్షిణభారతదేశ రాజకీయ పరిస్థితులు**

**d) మలి శాతవాహనులు మహారాష్ట్రను కోల్పోవడం**

1) i- d, ii- c, iii- b, iv- a

2) i- c, ii- d, iii- a, iv- b

3) i- c, ii- d, iii- b, iv- c

4) i- c, ii- d, iii- b, iv- a

- సమాధానం: 2

8. శాతవాహనుల చరిత్రకు ఉపయోగపడే స్వదేశీ గ్రంథాలేవి ?

i) కథాసరిత్సాగరం

ii) గార్గి సంహితలోని అంతర్భాగమైన యుగ పురాణం

iii) జైన సూత్ర గ్రంథాలు

iv) పురాణాలు

1) i, iii, iv

2) iv

3) ii, iv

4) i, ii, iii, iv

- సమాధానం: 4

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

9. శాతవాహనుల చరిత్రకు ఉపయోగపడని విదేశీ గ్రంథం /గ్రంథాలేవి ?

i) ప్లినీ- నేచురల్ హిస్టరీ

ii) జస్టిన్- ఎపిటోమ్

iii) అరియన్- గ్రీకు రచనలు

iv) టాలమి- భౌగోళిక గ్రంథం

1) i, ii

2) iii, iv

3) iv

4) ii

- సమాధానం: 4

10. శాతవాహన చరిత్ర రచనకు ప్రధానమైన పురాణాలేవి ?

i) వాయు పురాణం

ii) మత్స్య పురాణం

iii) భాగవత పురాణం

iv) విష్ణు పురాణం

v) బ్రహ్మాండ పురాణం

1) i, iv

2) i, ii, iii

3) i, ii, iv, v

4) i, ii, iii, iv, v

- సమాధానం: 4

విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

11. ఆంధ్రుల వంశావళిని తెలిపే ''కలియుగ రాజ వృత్తాంతం'' ఏ పురాణంలోని భాగం ?

1) వాయుపురాణం

2) భవిష్యపురాణం

3) మత్స్యపురాణం

4) భాగవతపురాణం

- సమాధానం: 2

12. పురాణాలను ''డైనాస్టీస్ ఆఫ్ కలి ఏజ్'' (Dynasties of Kali age) అనే పేరుతో ఆంగ్లంలోకి అనువదించిన వారు ?

1) శ్యామ శాస్త్రి

2) కన్నింగ్‌హాం

3) చార్లెస్ విల్కిన్స్

4) పార్గిటర్

- సమాధానం: 4

13. కింది వాటిలో సరైనది?

i) పురాణాల్లో పేర్కొన్న శాతవాహన రాజుల వివరాలు అనుమానాస్పదం, అస్థిరమైనవి.

ii) పురాణాల కంటే శాసనాలు, నాణాలు విశ్వసనీయమైన ఆధారాలు.

1) i

2) ii

3) i, ii

4) i, ii సరికావు

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

14.కింది వాటిలో సరికాని జత ?

గ్రంథం తెలిపే విషయం

i) మత్స్య పురాణం - శాతవాహన వంశ వృక్ష పట్టికలు

ii) కథాసరిత్సాగరం - శాతవాహనుల పాలన, ప్రజల స్థితిగతులు

iii) వాత్స్యాయన కామసూత్రాలు - శాతవాహనుల కాలం నాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

iv) జాగ్రఫీ (టాలమి) - శాతవాహన రాజ్యంలోని వాణిజ్య పట్టణాలు, ఓడరేవులు

v) పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్సీ - భారతదేశంలోని ఓడరేవులు గురించి, ఆఫ్రికాతో శాతవాహనుల సంబంధాలు.

1) i, v

2) iii, iv

3) v

4) iv

- సమాధానం: 3

15. శాతవాహనుల చరిత్రనకు సంబంధంలేని సమకాలిక వంశ చరిత్ర ?

i) శక ii) మౌర్య iii) శుంగ iv) కాణ్వ v) ఛేది vi) శ్రీకాకుళాంధ్ర విష్ణువు

vii) సంగం కాలం (చోళ, చేర, పాండ్య)

1) i, ii, vii

2) vii

3) vi

4) ii, vi

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

16. శాతవాహనుల ఆర్థిక స్థితిగతులు తెలిపే వెండి, రాగి, సీసం, పోటిన్ నాణాలు దొరికిన ప్రదేశాలు ?

i) ఆంధ్రప్రదేశ్ - నాగార్జునకొండ

ii) తెలంగాణ - కొండాపూర్

iii) మధ్యప్రదేశ్ - త్రిపురి

iv) మహారాష్ట్ర - నేవాసా

1) i, ii

2) iii, iv

3) i, iii, iv

4) i, ii, iii, iv

- సమాధానం: 4

17. శాతవాహనుల కాలంలో వర్తక వ్యాపారం ముఖ్యంగా రోమన్లతో జరిగిందనడానికి ఆధారాలేమిటి ?

i) రోమన్ సామ్రాజ్యాన్ని పాలించిన అగస్టస్, టిబెరియస్, నీరో చక్రవర్తుల నాణాలు ఆంధ్రప్రదేశ్, ఇతర ప్రాంతాలలో లభించాయి.

ii) ఆంధ్రప్రదేశ్‌లోని కడప, నంద్యాల, నెల్లూరు, విశాఖపట్నాలలో రోమన్ నాణాలు విస్తారంగా లభించాయి.

1) i

2) ii

3) i, ii రెండూకావు

4) i, ii

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

- సమాధానం: 4

18.శాతవాహనుల కాలంలో వాడుకలోనున్న కార్షపణం, కుశనము, సువర్ణము, పదక /ప్రతీక నాణాల ఆకృతి ?

1) గుండ్రం

2) చతురస్రం

3) అండాకృతి

4) 1,2,3

- సమాధానం: 4

19. ఆంధ్రప్రదేశ్‌లోని ఏఏ ప్రదేశాలలో జరిపిన పురావస్తు తవ్వకాల్లో శాతవాహనులకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి ?

i) అమరావతి

ii) భట్టిప్రోలు- గుడివాడ

iii) జగ్గయ్యపేట- గుంటుపల్లి

iv) రామతీర్థం- శాలిహుండం

1) i, iii, iv

2) ii, iii

3) ii, iii, iv

4) i, ii, iii, iv

- సమాధానం: 4

20. శాతవాహనుల సాంస్కృతిక చరిత్ర రచనకు తోడ్పడేవి ?

i) సాంచీ ద్వారములు

ii) అమరావతి చైత్య శిల్పం

iii) అజంతా చిత్రలేఖనం

1) ii

2) i, iii

3) ii, iii

4) i, ii, iii

- సమాధానం: 4

21. శాతవాహనులను పురాణాలలో ఏమని వ్యవహరించారు ?

i)ఆంధ్ర ii) ఆంధ్రజాతీయులు

విద్యా-విజ్ఞాన వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

iii) ఆంధ్ర భృత్యులు iv) శాతవాహన

1) ii, iii

2) i, iv

3) i, ii, iii

4) i, ii, iii, iv

- సమాధానం: 3

**22. భండార్కర్, విన్సెంట్ స్మిత్, బర్జెస్, రాప్సన్‌లు శాతవాహన ఆంధ్రులని పేర్కొనడానికి కారణం ?**

1) శాసనాలు, నాణాలపై శాతవాహన రాజుల పేర్లు ఉన్నాయి

2) పురాణాల్లో ఆంధ్ర రాజుల పేర్లు ఉన్నాయి

3) కట్టడాలు ఆంధ్రలో ఎక్కువగా ఉన్నాయి

4) శాసనాలు, నాణాలపై ఉన్న శాతవాహన రాజుల పేర్లు, పురాణాల్లో పేర్కొన్న ఆంధ్రరాజుల పేర్లతో చాలా వరకు సరిపోతున్నాయి.

https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

- సమాధానం: 4

**23. శాతవాహనులు, ఆంధ్రులు ఒకరేనని చెబుతూ, ఆంధ్రులు వింధ్య పర్వత ప్రాంత తెగలలో ఒకరిగా పేర్కొన్న చరిత్రకారుడు?**

1) K.A.నీలకంఠశాస్త్రి

2) బార్నెట్

3) P.T. శ్రీనివాస అయ్యంగార్

4) వి.ఎ. స్మిత్

- సమాధానం: 3

**24. శాతవాహన; ఆంధ్ర పదాలను ఈ విధంగా పేర్కొనవచ్చు ?**

1) గణనామం; రాజవంశావళి పేరు

2) గుర్తు; జాతి

3) రాజవంశావళి పేరు; గణనామం

4) బిరుదు; జాతి

- **సమాధానం:** 3

**25.ఆంధ్ర భృత్యులు అనగా 'ఆంధ్రసేవకులు' అనే పదాన్ని కింది విధంగా చెప్పవచ్చు ?**

1) విశ్వామిత్రుని శాపం మూలంగా వింధ్య పర్వత ప్రాంతాల్లో ఉన్న వారు

2) ఆంధ్ర మహావిష్ణువు సేవకులు

3) మౌర్యుల ఆస్థానంలో సేవకులుగా ఉన్న శాతవాహనుల పూర్వులు అశోకుని తదుపరి విజృంభించి స్వతంత్ర్యాధికారాన్ని పొందినవారు

4) పైవన్నీ

- **సమాధానం:** 3

**26. i) శాతవాహనుల శాసనాల్లో వారెక్కడా ఆంధ్రులమని చెప్పుకోలేదు**

**ii) సమకాలీన హాతిగుంఫా, గిర్నార్, తలంగుండు శాసనాలు శాతవాహనులని పేర్కొన్నాయేకానీ ఆంధ్రుల పేరు లేదు**

**iii) పురాణాలు ఆంధ్ర, ఆంధ్రభృత్య పదాలను వాడాయేకానీ శాతవాహన పదం వాడలేదు**

**iv) ఆంధ్రుల్లో శాతవాహనులు ఒక ఉపవంశం**

**పై వ్యాఖ్యానాలాధారంగా శాతవాహనుల జాతీయతపై గ..సుక్తంకర్ అభిప్రాయం?**

1) శాతవాహనులు ఆంధ్రులు

విద్యా-విజ్ఞాన సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

2) శాతవాహులు ఆంధ్రులుకారు, ఆంధ్ర భృత్యులు మాత్రమే

3) శాతవాహనులు విదేశీయులు

4) శాతవాహనులు ఉత్తరాదివారు

- **సమాధానం: 2**

**27.“శాతవాహనులు ఆంధ్రులుకారనీ, పురాణాలు తెలిపినట్టు ఆంధ్రభృత్యులు మాత్రమే” అనే V.S.సుక్తంకర్ వాదాన్ని బలపరచినవారు?**

1) వి.ఎ. స్మిత్

2) రాయచౌదరి

3) శ్రీనివాసశాస్త్రి

4) 2,3

- **సమాధానం: 4**

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**28.కింది వాటిలో సరైనది ?**

**i) శాతవాహనులు ఆంధ్రదేశాన్ని పాలిస్తున్న కాలంలో సంకలనం అయినందున పురాణాలు వారిని ఆంధ్రులని వర్ణించుండవచ్చని రాయ్‌చౌదరి అన్నారు**

**ii) ఆంధ్రుల భాష తెలుగు, శాతవాహనులు వాడినది ప్రాకృత భాష. కాబట్టి శాతవాహనులు ఆంధ్రేతరులని శ్రీనివాసశాస్త్రి వాదము**

1) i

2) ii

3) i, ii

4) i, ii కాదు

- **సమాధానం: 3**

29. అశోకుని శాసనాల్లోని సాతేయపుత్రులే శాతవాహనులని అన్నది ?

1) బార్నెట్

2) పార్గిటర్

3) V.S.భక్లే

4) గొర్తి వెంకట్రావ్

- సమాధానం: 3

30. V.S.సుక్తంకర్ శాతవాహనుల జన్మస్థలం కర్ణాటకలోని బళ్ళారని అనడానికి కారణం ?

i) శాతవాహన రాజైన 3వ పులోమావికి చెందిన 'మ్యాఖదొని' (జనగలిగుండు అనే రాతి) శాసనంలో ఈ ప్రాంతాన్ని 'శాతవాహనిహార' గా తెలిపారు. ఇది బళ్ళారి జిల్లాలో ఉంది.

ii) పల్లవ శివస్కందవర్మ బళ్ళారి జిల్లాలోని హిరడగల్లి తామ్రశాసనంలో 'శాతవాహనిరట్ట' గా ఈ ప్రాంతాన్ని పేర్కొన్నారు.

https://t.me/joinchat/AAAAEdQrr7Jhup5fdmvGw

1) i

2) ii

3) i,ii

4) i,iiలు అసత్యాలు

- సమాధానం: 3

31. ఖారవేలుని హాతిగుంఫా శాసనం, బాలశ్రీ నాసిక్ శాసనం ఆధారంగా విదర్భరాజ్యమే శాతవాహనుల జన్మస్థానమన్నవారు ?

1) బర్జెస్

2) వి.వి.మిరాశీ

3) వి.వి.కృష్ణశాస్త్రి

4) భండార్కర్

- సమాధానం: 2

32.ప్రాకృత భాషను ఉపయోగించినందున శాతవాహనులు మహారాష్ట్రులన్న చరిత్రకారుడు ?

1) గొర్తి వెంకట్రావ్

2) భండార్కర్

3) పి.టి.శ్రీనివాస అయ్యంగార్

4) వి.ఎ.స్మిత్

- సమాధానం: 3

విద్యా-విజ్ఞాన సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

33. జోగేల్కర్ పండితుని ప్రకారం శాతవాహనుల జన్మస్థలం మహారాష్ట్ర.
ఈ వ్యాఖ్యకు సంబంధించి కింది వాటిలో సరైనది?

i) మహారాష్ట్రలోని పూనే జిల్లాలోని ఆంధ్రీనది తీరవాసులు శాతవాహనులు

ii) క్షహరాటులను తరిమివేసి, వివిధ తెగల్ని ఐక్యం చేసి నవరాష్ట్రాన్ని (మహారాష్ట్ర) స్థాపించారు.

iii) శాతవాహనులు మాతృసంజ్ఞలను వాడారు. ఇది మహారాష్ట్ర ఆచారం.

1) i, iii

2) i, ii

3) ii, iii

4) i, ii, iii

- సమాధానం: 4

**34. V.S.బాక్లే, .అ.జోగెల్కర్, కె. గోపాలాచారివంటి పండితులు శాతవాహనుల స్వస్థలం మహారాష్ట్ర అని చెప్పడానికి కారణం ?**

1) శాతవాహన రాజుల వివరాలు స్పష్టంగా మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో మాత్రమే దొరుకుతున్నాయి.

2) మాతృసంజ్ఞలను వాడారు.

3) తొలి శాతవాహన శాసనాలు, నాణాలు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో లభ్యమైనాయి.

4) 1, 2, 3

- **సమాధానం:** 3

**35. ‘శాతవాహనులు ఆంధ్రులని అంగీకరిస్తే వారి సామ్రాజ్యం తూర్పు నుంచి పశ్చిమానికి విస్తరించిందని చెప్పవచ్చు’ అని అన్నదెవరు ?**

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం వేదిక
https://t.me/joinchat/AAAAAEdQrr7JNp5fdmvGw

1) K.A.N. శాస్త్రి

2) గొర్తి వెంకటరావు

3) ప్రిజులుస్కి

4) కౌశాంబి

- **సమాధానం:** 2

**36. చరిత్రకు తెలిసిన నాటి నుంచి ఆంధ్రులు కృష్ణా, గోదావరి నదీ మైదానాల ప్రాంతాల్లో నివసించేవారని శాతవాహనుల ఏకైకత్వాన్ని తెలిపిన వారు ?**

1) గుత్తి వెంకటరావు

2) మారేమండ రామారావు

3) నేలటూరు వెంకటరమణయ్య

4) 1,2,3

- సమాధానం: 4

37.i) శాతవాహనులు ఒక రాజ్యాధికార శక్తిగా ఆంధ్రలో ఆవిర్భవించారు.

ii) తమ పాలనను తొలినాళ్ళలో నాసిక్ దాకా విస్తరించారు.

iii) తొలి శాసనాల లభ్యస్థానం వీరి చరిత్రకు అంతగా ఆధారపడదగినది కాదు.

iv) గాథాసప్తశతిలో 'హాలుని రాజ్యంలో గోదావరి ఆవిర్భవించి ప్రవహించి సాగరంలో కలుస్తుంది' అనే వాక్యం ఉంది.

పై వ్యాఖ్యానాలాధారంగా.. ఆర్.జి. భండార్కర్, వి.ఎ.స్మిత్, ఎం.రామారావు, జి.వి. రావుల అభిప్రాయంలో శాతవాహనులు ?

1) మహారాష్ట్రులు

2) ఆంధ్రులు

3) విదర్భ ప్రాంతీయులు

4) 1, 2, 3

- సమాధానం: 2

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

38. శాతవాహన, శాతకర్ణి, చిముకుని (శ్రీముఖుని) నాణాలు తెలంగాణలోని కోటిలింగాల, కొండాపూర్‌లలో లభ్యమైనాయి. శ్రీముఖుని నాణాలు కేవలం కోటిలింగాల ప్రాంతంలో మాత్రమే దొరకడం వల్ల శాతవాహనుల పాలన తెలంగాణలోనే ప్రారంభమైందని అన్నవారు ?

i) అజయ్‌మిత్ర శాస్త్రి

ii) దేమెరాజారెడ్డి

iii) ఠాకూర్ రాజారాం సింగ్

iv) వి.వి.కృష్ణశాస్త్రి

1) i, iv

2) ii, iii, iv

3) iv

4) i, ii, iii, iv

- సమాధానం: 4

39. తెలంగాణలోని కోటిలింగాల ప్రాంతంలో లభ్యమైన నాణేల ఆధారంగా ప్రఖ్యాత పురాతత్వవేత్త P.V.P శాస్త్రి అభిప్రాయం ప్రకారం శాతవాహనులు ?

I) మొదటి నుంచి శాతవాహనులు ఆంధ్రులు

ii) కోటిలింగాల ప్రాంతమే తొలి శాతవాహనుల జన్మస్థలం

iii) ఈ ప్రాంతం శాతవాహన యుగానికి ముందు, శాతవాహనుల కాలానికి సంబంధించినది.

1) i, ii

2) ii

3) ii, iii

4) i, ii, iii

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

- సమాధానం: 4

40. శాతవాహనులు శుంగ వంశానికి సమకాలికులని, కృష్ణా గోదావరి ప్రాంతం నుంచి పశ్చిమ భాగానికి విస్తరించారన్న పండితుడు ?

1) సుక్తంకర్

2) V.V.కృష్ణశాస్త్రి

3) రాప్సన్

4) గోపాలాచారి

- సమాధానం: 3

**41. బర్జెస్, బార్నెట్ పండితుల ప్రకారం శాతవాహనుల తొలి, తర్వాత రాజధానులు ?**

1) ప్రతిష్ఠానపురం- అమరావతి

2) శ్రీకాకుళం- ధాన్యకటకం

3) భోదన్- శ్రీకాకుళం

4) ధాన్యకటకం- కోటిలింగాల

- సమాధానం: 2

**42. కింది వాటిలో ధాన్యకటకానికి సంబంధించినది ?**

**i) దీనికి ధమ్మకడ, ధరణికోట, శ్రీధాన్య, శ్రీస్థాన అనే పేర్లు కూడా ఉన్నాయి**

**ii) బౌద్ధ వాఙ్మయంలో దీనిని పూర్వశైలగా వర్ణించారు.**

**iii) యువాన్ చాంగ్ దీనికి తూర్పున వజ్రపాణి ఆలయం ఉన్నట్టు తెలిపాడు.**

**iv) సెరివణిజ జాతకం దీనిని 'ఆంధ్రగనగరి'గా తెలిపింది.**

విద్యా-విజ్ఞాన సమాచార వేదిక
https://t.me/joinchat/AAAAAEdQrr7Jlup5fdmvGw

1) i, iii, iv

2) ii, iv

3) ii, iii

4) i, ii, iii, iv

- సమాధానం: 4

**43. i) మజ్జిమ దేశ సరిహద్దుల్లోని 'శతకణ్ణిక' నగరాన్ని వినయ పిటిక తెల్పుతుంది.**

**ii) అస్సక, ములక జనపథాలను ఆంధ్ర రాజ్యాలుగా 'సుత్తనిపాతం' చెబుతుంది.**

**iii) జైన వాఙ్మయం ప్రకారం శాతవాహనుల రాజధాని ప్రతిష్టానం.**

**iv) నెవాసా వద్ద తొలి శాతవాహన రాజులైన కన్హ, సిరిశాతకణి, సిరిశాతవాహనుల నాణాల ముద్రలు లభించాయి.**

v) సిరి శాతవాహన నాణాలు పూణా, వరంగల్, హైదరాబాద్, కొండాపూర్‌లలో లభించాయి.

vi) పైఠాన్ గుండా దేశీయ, విదేశీయ వాణిజ్యం జరిగేది.

పై వాక్యాల ఆధారంగా శాతవాహనుల తొలి అధికారపీఠం ?

1) కొండాపూర్

2) ప్రతిష్ఠానపురం/ పైఠాన్

3) హైదరాబాద్

4) వరంగల్

- సమాధానం: 2

44. శాతవాహనుల వంశోత్పత్తిని తెలిపే జినప్రభాసూరి అనే జైనపండితుడి గ్రంథం ?

1) ద్వాత్రింశత్పుత్తాలిక

2) కథాసరిత్సాగరం

3) ప్రతిష్ఠానపురకల్ప

4) సమయసార

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచార గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

- సమాధానం: 3

45. క్రీ.శ.7వ శతాబ్దానికి చెందిన ద్వాత్రింశత్పుత్తాలిక తెలిపే విషయాలు?

i) సంస్కృత కథా కావ్యం

ii) శాతవాహన వంశోత్పత్తి జనప్రభసూరి చెప్పిన బ్రాహ్మణ- నాగ సంబంధాన్నే తెలుపుతుంది.

iii) కథాసన్నివేశం ఉజ్జయినీ నగరంగా చెబుతుంది.

1) ii, iii

2) i, iii

3) i, ii

4) i, ii, iii

- సమాధానం: 4

46. జతపరచండి.

గ్రంథం

i) అభిదాన చింతామణి

ii) కథాసరిత్సాగరం

iii) ప్రతిష్ఠానపురకల్ప

శాతవాహన నిర్వచనం

a) సాత అనే యక్షుని వాహనంగా కలవాడు

b) శతాధికంగా వాహనాలు పొందినవాడు

c) సుఖప్రదమైన వాహనం కలవాడు

1) i- a, ii- b, iii- c

2) i- c, ii- a, iii- b

3) i- c, ii- b, iii- a

4) i- b, ii- a, iii- c

- సమాధానం: 2

47. "శాలివాహన" పదం "శాతవాహన" కు అపభ్రంశ రూపంగా చెప్పిన ప్రాకృత వ్యాకరణవేత్త ?

1) శర్వవర్మ

2) రాజశేఖరుడు

విద్యావిజ్ఞాన సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

3) పతంజలి

4) హేమచంద్రుడు

- సమాధానం: 4

**48.కింది వ్యాక్యానాల్లో సరైంది.**

**(i) ముండారి భాష ప్రకారం శాతవాహన అంటే గుర్రం కుమారుడని ఫ్రిజులుస్కీ తెలిపాడు.**

**(ii) మౌర్యుల నుంచి సేనలను, ఏనుగులను, గుర్రాలను మొదలైన వాహనాలను పొంది శాతవాహనులైనారని కె. గోపాలాచారి అభిప్రాయం.**

1) i సత్యం. ii అసత్యం

2) i, iiలు అసత్యాలు

3) i అసత్యం. ii సత్యం.

4) i, iiలు సత్యాలు

- సమాధానం: 4

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

**49.పురాణాల్లో మొదటిగా పేర్కొన్న ఏ వ్యక్తి, శాతవాహనుల వంశ మూలపురుషుడైన సాదవాహనుడు ఒక్కరే అని కోటిలింగాల వద్ద దొరికిన నాణాల ఆధారంగా నిర్ధారించవచ్చు ?**

1) కన్హ

2) శాతకర్ణి

3) సిముక

4) శాతకర్ణి II

- సమాధానం: 3

**50. మహారాష్ట్రలోని నెవాసా, తెలంగాణలోని కొండాపూర్‌లలో లభించిన నాణాలు శాతవాహన రాజులలో ఎవరివి ?**

1) సదవాహన

2) కన్హ

3) శాతకర్ణి - I

4) గుర్తుపట్టలేము

- **సమాధానం: 1**

**51. 'శాతవాహనులు బ్రాహ్మణ కులస్తులు'. దీనికి సంబంధించి కింది వాటిలో సరైనది ?**

1) మొదటి శాతకర్ణి అనేక వైదిక క్రతువులు చేశాడు

2) గౌతమిపుత్రశాతకర్ణి ఆగమనిలయుడని, క్షత్రియదర్పమానమర్ధనుడని, ఏకబ్రాహ్మణుడని నాశిక్ శాసనం తెల్పింది

3) వాసిష్ఠ, గౌతమ వంటి ఉన్నత గోత్రాల బ్రాహ్మణులు శాతవాహనులకు తమ కుమార్తెలను ఇచ్చి వివాహం చేశారు

4) పైవన్నీ

- **సమాధానం: 4**

**52. i) బాలశ్రీ తాను రాజర్షిపత్నిగా తెల్పింది**

**ii) వైదిక వాఙ్మయం ఆంధ్రులను అనార్యులుగా తెల్పుతుంది.**

**iii) జైన వాఙ్మయం శాతవాహన మూల పురుషుడు బ్రాహ్మణ యువకుడినకు, శూద్ర స్త్రీ యందు జన్మించినట్లు తెల్పుతుంది.**

**iv) కథాసరిత్సాగరం ప్రకారం సాతుడు అనే యక్షుడు ఒక బ్రాహ్మణ కన్యను వరించడంతో శాపగ్రస్తుడైనట్లు తెల్పుతుంది**

https://t.me/joinchat/AAAAAEdOrr7hup5fdmvGw

v) 'శాలివాహన' అనే పదాన్ని బట్టి అనార్యజాతిగా ఉండిన శాతవాహనులు వ్యవసాయవృత్తిని అవలంబిస్తూ బలవంతులైనారు.

ఈ వ్యాఖ్యానాలాధారంగా శాతవాహనుల కులం ?

1) శూద్రులు

2) బ్రాహ్మణులు

3) క్షత్రియులు

4) వర్ణసాంకర్యం జరుగుతున్న ఆ రోజుల్లో కులాన్ని నిర్ణయించలేము

- సమాధానం: 4

53. 'శాతవాహనులు తల్లివైపు గోత్రాలను పాటించని క్షత్రియులని' అన్నది ?

1) ఆర్. జి. భండార్కర్

2) కె. గోపాలాచారి

3) మికాషి

4) వి. వి. కృష్ణశాస్త్రి

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

- సమాధానం: 2

54.వృషలుడు అంటే వర్ణధర్మాన్ని విస్మరించడంవల్ల కులాన్ని పోగొట్టుకున్నవాడు లేదా కులంలేని వాడిగా పురాణాలు ఏ ఆంధ్రజాతీయుడిని పేర్కొన్నాయి ?

1) శాతకర్ణి II

2) సిముక

3) చంతశాతకర్ణి

4) హాలుడు

- సమాధానం: 2

Downloaded from http://SmartPrep.in

# శాతవాహన అనంతర యుగం

. శాతవాహనుల తర్వాత ఆంధ్రదేశాన్ని ఇక్ష్వాకులు, బృహత్పలాయనులు, శాలంకాయనులు, ఆనందగోత్రజులు, విష్ణుకుండినుల రాజవంశాలు పాలించాయి. వీరి కాలంలో ఆంధ్రదేశం ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందింది.

## ఇక్ష్వాకులు (క్రీ.శ. 225 - 300)

**ఆంధ్ర దేశాన్ని పాలించిన తొలి క్షత్రియులు ఇక్ష్వాకులు. మొదటి శాంతమూలుడు (వాశిష్ఠీ శ్రీ శాంతామూలుడు) ఇక్ష్వాక రాజ్యస్థాపకుడు. వీరి రాజధాని విజయపురి. అధికార భాష ప్రాకృతం. అధికార చిహ్నం సింహం**

పురాణాల్లో ఇక్ష్వాకులను శ్రీపర్వతీయులు, ఆంధ్రభృత్యులుగా పేర్కొన్నారు. వాయుపురాణం ప్రకారం అయోధ్యను పాలించిన ఇక్ష్వాకుడి కుమారుడు వికుక్షి తండ్రి తర్వాత పాలకుడయ్యాడు. విష్ణుపురాణంలో ఇక్ష్వాకులను బుద్ధుడి వారసులుగా పేర్కొన్నారు. బ్యూలర్, రాప్సన్ లాంటి చరిత్రకారులు ఇక్ష్వాకులు అయోధ్య ప్రాంతం నుంచి దక్షిణ ప్రాంతానికి వచ్చారని ప్రకటించారు. కానీ, జైన మత గ్రంథమైన ధర్మామృతంఇక్ష్వాక వంశస్థుడైన యశోధనుడు వేంగి దేశానికి



ఇక్ష్వాకుల కాలమునాటి శాసనము (క్రీ. శ. 3వ శతాబ్దము)

1. సిధం మహారాజస అసమేధయాజిస అనేక హిరంణకోటిగోసతసహస హలసత
2. సహసదాయిస సవథేసు అపతిహతసంకపస వాసిఠీపుతస ఇఖాకుస

Downloaded from http://SmartPrep.in

వచ్చి ప్రతీపాలపురంను నిర్మించినట్లు వివరిస్తోంది. వీర పురుషదత్తుడి 'నాగార్జున కొండ శాసనం' ఇక్ష్వాకులను శాక్యముని వంశస్థులని పేర్కొంటుంది. కాల్డ్‌వెల్ పండితుడు మాత్రం కృష్ణానదీ తీరంలో ఇక్షు (చెరకు) చిహ్నాన్ని ఆరాధించే స్థానిక గణరాజులే ఇక్ష్వాకులు అని పేర్కొన్నాడు. ఇక్ష్వాకులు కన్నడవాసులని వోగెల్ పండితుడు; తమిళ ప్రాంతవాసులని గోపాలాచారి పేర్కొన్నారు. పురాణాలు ఏడుగురు ఇక్ష్వాక రాజులను గురించి పేర్కొంటుండగా, శాసనాలు మాత్రం నలుగురి రాజుల గురించి ప్రస్తావిస్తున్నాయి.

### రాజకీయ చరిత్ర

ఆంధ్రను పాలించిన తొలి క్షత్రియులు ఇక్ష్వాకులు. పల్లవ రాజులు వీరకూర్చవర్మ మంచికల్లు శాసనం, శివస్కంధవర్మ మైదవోలు శాసనాలు పల్లవుల చేతిలో ఇక్ష్వాకులు ఓడిపోయినట్లు పేర్కొంటున్నాయి. చివరి శాతవాహన చక్రవర్తి మూడో పులోమావిని ఓడించి మొదటి శాంతమూలుడు / వాశిష్ఠీపుత్ర శ్రీ క్షాంతామూలుడు ఇక్ష్వాకు రాజ్యాన్ని స్థాపించాడు. రామిరెడ్డి పల్లి, నాగార్జునకొండ, జగ్గయ్యపేట శాసనాలు ఇక్ష్వాకుల చరిత్రకు ప్రధాన ఆధారాలు. ఇక్ష్వాకుల రాజధాని విజయపురి. అధికార భాష ప్రాకృతం. అధికార చిహ్నం సింహం.

### మొదటి శాంతమూలుడు

ఇక్ష్వాకు రాజ్య స్థాపకుడు. చివరి శాతవాహన రాజు మూడో పులోమావిని ఓడించి రాజ్యస్థాపన చేశాడు. రెంటాల, కేశనపల్లి శాసనాల ప్రకారం ఇతడు అశ్వమేధ, వాజపేయాది క్రతువులను నిర్వహించాడు. నాగార్జున కొండ వద్ద అశ్వమేధయాగం వేదికలు బయల్పడ్డాయి. ఇతడు మహారాజ బిరుదు ధరించాడు. లక్ష నాగళ్లతో భూమిని దున్ని శతసహస్ర హాలక బిరుదును కూడా పొందాడు. బంగారు నాణేలు, లక్షలాది గోవులను దానం చేశాడు. ఇతడి భార్య మాఠరీ దేవి. సోదరీమణులు హర్మ్యశ్రీ, శాంతశ్రీ. కుమారుడు వీరపురుషదత్తుడు, కుమార్తె అడవి శాంతిశ్రీ. తన కుమార్తెను స్కంధ విశాఖుడికి ఇచ్చి వివాహం జరిపించాడు. ఉజ్జయిని శక రాకుమార్తె రుద్రభట్టారికను తనకోడలిగా చేసుకున్నాడు. శాంతమూలుడు వైదిక మతస్థుడు. కార్తికేయుడి ఆరాధకుడు. నాగార్జునకొండ / శ్రీ పర్వతం వద్ద కార్తికేయ ఆలయం నిర్మించాడు.

SmartPrep

Downloaded from http://SmartPrep.in

### వీరపురుషదత్తుడు

శాంతమూలుడి తర్వాత అతడి కుమారుడు వీరపురుషదత్తుడు రాజ్యానికి వచ్చాడు. ఇతడు మొదట శైవమతాన్ని అనుసరించినప్పటికీ ఆ తర్వాత బౌద్ధమతాన్ని స్వీకరించాడు. ఇతడి కాలం దక్షిణ దేశంలోబౌద్ధమతానికి స్వర్ణయుగంగా పేరొందింది. భావ వివేకుడు అనే పండితుడు విజయపురి వద్ద ఒక విహారాన్ని నిర్మించినట్లు సీయూకీ గ్రంథం తెలుపుతోంది. వీరపురుషదత్తుడు శివలింగాన్ని తొక్కుతున్నట్లుగా ఉన్న మాంధాత శిల్పం (పుణ్యశిల) కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేటలో బయల్పడింది. మేనరికపు వివాహాలను ప్రారంభించింది వీరపురుషదత్తుడే. నాగార్జునకొండలో పుష్పభద్రస్వామి, అష్టభుజ స్వామి, హారితీ దేవాలయాలను నిర్మించాడు. ఇతడి విజయాలు, ఆరోగ్యం కోసం శాంతిశ్రీ అనేక దానాలు చేసింది. ఇతడి 6వ పాలనా సంవత్సరంలో నాగార్జునకొండ మహాచైత్యాన్ని పునరుద్ధరించి ఆయక స్తంభాలు నిలిపారు. రాజ భాండాగారికుడు 'బోధిశర్మ' మేనకోడలైన ఉపాసికా బోధిశ్రీ శ్రీ పర్వతంలో చుళధమ్మగిరిపై చైత్యాన్ని నిర్మించింది. వీరపురుషదత్తుడి భార్యలు భట్టిమహాదేవి, రుద్ర భట్టారిక, బాపిశ్రీ, షష్ఠిశ్రీ (బాపిసిరి, షష్ఠిసిరి). ఇతడి కుమార్తె పేరు కొడబలశ్రీ / కొండబాలశ్రీ. అల్లుడు శివస్కంధ శాతకర్ణి.

### ఎహూవల శాంతమూలుడు/ రెండో శాంతామూలుడు

వీరపురుషదత్తుడు, భట్టిమహాదేవిల సంతానం రెండో శాంతమూలుడు. ఇతడు వమ్మభట్టాదేవి అనే క్షాత్రప రాకుమారిని వివాహం చేసుకున్నాడు. ఇతడి సోదరి పేరు కొండ బాలశ్రీ/ కొడబలశ్రీ. ఆంధ్రదేశంలో తొలి సంస్కృత శాసనం వేయించిన పాలకుడు ఇతడే (భారతదేశంలో తొలి సంస్కృత శాసనం వేయించింది రుద్రదాముడు). ఇతడి సేనాని ఎలిసిరి కుమారస్వామి దేవాలయాన్ని నిర్మించాడు. కొండ బాలశ్రీ మహీశాసకులకు విహారాన్ని నిర్మించింది. కాగా రెండో శాంతమూలుడు మహాసేన దేవాలయాన్ని నిర్మించాడు.

### రుద్రపురుషదత్తుడు

చివరి ఇక్ష్వాక పాలకుడు రుద్రపురుషదత్తుడు. పల్లవ రాజు సింహవర్మ చేతిలో ఓడిన ఇక్ష్వాక రాజు ఇతడే. తనను తాను శివభక్తుడిగా ప్రకటించుకున్నాడు. నాగార్జునకొండ,

SmartPrep

Downloaded from http://SmartPrep.in

గురజాలల్లో ఇతడి శాసనాలు లభించాయి.

### ఇక్ష్వాకుల సాంస్కృతిక సేవ

వీరి కాలంలో రాష్ట్ర పాలకులను మహాతలవర అని పిలిచేవారు. మాతృమూర్తుల పేర్లను తమ పేర్ల ముందు పెట్టుకునేవారు. బౌద్ధమత నిర్మాణాలు విరివిగా జరిగి స్వర్ణయుగంగా పేరొందింది. ఉపాసికా బోధిశ్రీ బౌద్ధమత ప్రచారకులకు ధన సహాయం చేసి కాశ్మీర్‌తోపాటు చైనాలో బౌద్ధాన్ని ప్రచారం చేయించింది. వీరి కాలం నాటి మహాసాంఘికులను అంధకులు అనేవారు. శాతవాహనుల్లా వీరు కూడా తమ పేర్ల ముందు మాతృమూర్తుల పేర్లను ఉంచుకున్నారు. దక్షిణ భారతదేశంలో హిందూదేవాలయాల నిర్మాణాన్ని ప్రారంభించినవారు ఇక్ష్వాకులే. దేశంలో ఏర్పాటు చేసిన తొలి ద్వీపపు మ్యూజియం నాగార్జునకొండ మ్యూజియం వీరి కాలానికి చెందింది. నాటి వర్తక బృందాలను నేగమాలు అనేవారు. గ్రామ సముదాయాలనుగ్రామపంచిక అనేవారు. సువర్ణం, ఫణం, దీనార్, మారకం లాంటి నాణేలను వినియోగించారు. శాంతిశ్రీ నాగార్జునకొండ వద్ద చైత్యాన్ని నిర్మించింది. కొండబాలశ్రీ విహారాన్ని నిర్మించింది. శ్రీ శాంతమూలుడి భార్య మాఠరీ దేవి అమరావతిలో నివసించే బౌద్ధ బిక్షువులకు నెలరోజుల పాటు అన్నదాన వ్రతం చేపట్టింది. భారతదేశంలో మొదటి బౌద్ధ విశ్వవిద్యాలయం నాగార్జున కొండ విశ్వవిద్యాలయం. వీర పురుషదత్తుడి కాలంలో ఈ విశ్వవిద్యాలయానికి ఉపకులపతి రెండో నాగార్జునుడు. ఈ విశ్వవిద్యాలయం విజయపురి దక్షిణాది బుద్ధగయగా పేరొందింది. మోటుపల్లి, ఘంటశాల నాటి ప్రధాన ఓడరేవులు. నాటి సమాజంలో సతీసహగమనం ఉన్నట్లు ఆధారాలు లభించాయి.



### బృహత్పలాయనులు

SmartPrep

Downloaded from http://SmartPrep.in

కృష్ణానది ఉత్తర ముఖద్వారంలో ఉన్న ప్రాంతాన్ని వీరు పరిపాలించారు. వీరి వంశచరిత్రకు ఒకేఒక చారిత్రక ఆధారం కొండముది తామ్రశాసనం. దీని ప్రకారం వీరి రాజ్యాన్ని ఒకేఒక రాజు పాలించినట్లుగా తెలుస్తుంది. ఇతడే జయవర్మ. ఇతను బ్రాహ్మణ మతాభిమాని. ఇతడి ఇష్టదైవం మహేశ్వరుడు. మహేశ్వర పాద పరిగ్రహీత ఇతని బిరుదు. ఇతని మరణానంతరం శాలంకాయనులు వీరి రాజ్యాన్ని పాలించారు.

### శాలంకాయనులు (క్రీ.శ. 300 - 440)

శాలంకాయనులను బప్ప భట్టారక పాదభక్తులుగా పిలిచేవారు. విజయదేవవర్మ శాలంకాయన రాజ్య స్థాపకుడు. వీరి రాజధాని వేంగి. రాజభాష సంస్కృతం. రాజలాంఛనం వృషభం. వీరి ఆరాధ్య దైవం చిత్రరథ స్వామి. శాలంకాయనుల చరిత్రకు మూడు ప్రాకృత భాషా శాసనాలు, ఆరు సంస్కృత భాషా శాసనాలు, ఒక ప్రాకృత, సంస్కృత మిశ్రమ భాషా శాసనం మొత్తంగా 10 శాసనాలు ఆధారం. శాలంకాయన అంటే నంది అని అర్థం. టాలమీ తన జాగ్రఫీ గ్రంథంలో బెన్‌గురాన్ (వేంగి) దగ్గరలో సలెకినాయ్ (శాలంకాయనులు) ఉన్నట్లు పేర్కొన్నాడు. విజయదేవ వర్మ తర్వాత పాలించిన శాలంకాయన రాజు హస్తివర్మ. సముద్రగుప్తుడి దక్షిణ భారతదేశ దండయాత్రలో ఓడిపోయిన (వేంగి) శాలంకాయన రాజు ఇతడే. హస్తివర్మ ఆస్థానంలో భావ వివేకుడు, బుద్ధదత్తుడు అనే పండితులున్నట్లు తెలుస్తోంది. భావ వివేకుడి పేరుతోనే భావయపట్ల (బాపట్ల) వెలసింది. బర్మాకు చెందిన బుద్ధదత్తుడిని హస్తివర్మ సన్మానించాడు. ఏలూరు సమీపంలో చిత్ర రథస్వామి ఆలయాన్ని హస్తివర్మ నిర్మించాడు. బర్మా గ్రంథాల్లో శాలంకాయన రాజ్యాన్ని సాన్-లాన్-క్రోన్ అని ప్రస్తావించారు. శాలంకాయనుల కాలంలోనే దిఙ్నాగుడు వేంగిపురాన్ని సందర్శించాడు.

ఏలూరు ప్రాకృత శాసనం ప్రకారం రాజ్య స్థాపకుడు విజయదేవవర్మ. కానుకొల్లు, గుంటుపల్లి శాసనల ప్రకారం శాలంకాయన స్వతంత్ర అధికారాన్ని స్థాపించింది హస్తివర్మ. శాసనాల్లో హస్తివర్మను నానా ప్రకార విజయస్య, ధర్మమహారాజ లాంటి బిరుదులతో ప్రస్తావించారు. హస్తివర్మ కుమారుడు నందివర్మ. ఇతడే కానుకొల్లు శాసనం వేయించాడు.

SmartPrep

Downloaded from http://SmartPrep.in

నందివర్మకు గోసహస్రప్రదాయి, వివిధ ధర్మ ప్రధానస్య అనే బిరుదులు ఉన్నాయి. నంది వర్మ మనుమడు, రెండో హస్తివర్మ కుమారుడు అయిన ఖండపోత్త ఆయురారోగ్యాల కోసం బ్రాహ్మణులకు దానం చేశాడు.

మొదటి నందివర్మను ఓడించి అతడి సోదరుడు రెండో దేవవర్మ సింహాసనం ఆక్రమించాడు. రెండో దేవవర్మను ఓడించి అఛండవర్మ రాజ్యానికి వచ్చినట్లు అతడి ధారికాటూరి శాసనం తెలుపుతోంది. అచండవర్మ తర్వాత అతడి సోదరుడు రెండో హస్తివర్మ రాజ్యానికి వచ్చినట్లు అతడి పెనుగొండ శాసనం తెలియజేస్తోంది. (నంది వర్మను ఓడించిన దేవవర్మ అశ్వమేధయాగం చేసి రెండో విజయదేవవర్మ పేరుతో రాజ్యపాలన చేశాడు). తర్వాత రాజ్యానికి వచ్చిన విజయనంది వర్మ/ రెండో నందివర్మ ఎక్కువ శాసనాలు వేయించిన శాలంకాయన రాజుగా పేరొందాడు. చివరి శాలంకాయన రాజు విజయస్కంధ వర్మ.

గుంటుపల్లిలోని బౌద్ధ క్షేత్రానికి దానధర్మాలు చేసింది రెండో నందివర్మ. ఆంధ్రదేశంలో విష్ణుదేవాలయాలు ఉన్నట్లు తెలిపే తొలి శాసనం పెదవేగి శాసనం. దీన్ని రెండో నందివర్మ వేయించాడు. విజయదేవవర్మ వేయించిన ఏలూరు శాసనంలో మున్యద అనే రాజకీయోద్యోగి పేరు ప్రస్తావించారు. నాటి ప్రముఖ రేవుపట్నం ప్రాలూర. ప్రాలూరలోని విష్ణుగృహస్వామి ఆలయానికి విజయనందివర్మ/ రెండో నందివర్మ గ్రామాలను దానం చేశాడు. కొల్లేరు, పెదవేగి శాసనాలను రెండో నందివర్మ; కంతేరు శాసనాన్ని విజయస్కంధవర్మ వేయించారు. వీరి సమకాలీనుడైన దిజ్ఞాగుడు శుద్ధ ఆర్కవిద్యకు పునాది వేశాడు. చండవర్మ బిరుదు ప్రతాపోనత సామంతస్య, రెండో నందివర్మ బిరుదు పరమభాగవతుడు కాగా విజయదేవవర్మ బిరుదు పరమ మహేశ్వరుడు. బప్ప భట్టారకులు అంటే తండ్రిని దైవంగా భావించే వారని అర్థం.

## ఆనందగోత్రికులు

శాలంకాయనులకు ఇంచుమించు సమకాలీకులుగా కృష్ణానదికి దక్షిణంగా ఉన్న ప్రాంతాన్ని ఆనందగోత్రికులు పాలించారు. వీరి రాజధాని కందరపురం. వీరు తమను త్రికూటపర్వాదీపులుగా అభివర్ణించుకున్నారు. ఆనందగోత్రికులకు సంబంధించి రెండు తామ్రశాసనాలు, ఒక శిలాశాసనం లభ్యమయ్యాయి. కందరరాజు చేజెర్ల శిలా శాసనం

Downloaded from http://SmartPrep.in

వేయించాడు. ఇతడు పల్లవరాజు నుంచి ధాన్యకటకం గ్రహించి అమరావతి స్తూపరక్షణాభారం వహించినట్లు తెలుస్తోంది. ఇతడు మొదట బౌద్ధం తర్వాత వైదిక మతాన్ని అనుసరించినట్లు తెలుస్తోంది. అత్తివర్మ గోరంట్ల తామ్రశాసనాన్ని వేయించాడు. అత్తివర్మను శాసనంలో 'హిరణ్య గర్భోద్భవ' అని వర్ణించారు. ఇతడు శైవుడు. వైదిక మతోద్ధారకుడు. వంకేశ్వరుడి భక్తుడు. దామోదరవర్మ అనే రాజు 14 మంది బ్రాహ్మణులకు కంగూర గ్రామాన్ని అగ్రహారంగా ఇస్తూ 'మట్టెపాడు' శాసనంవేయించాడు. ఇతడి అనంతరం రాజ్యాన్ని విష్ణుకుండినులు ఆక్రమించారు.

విష్ణుకుండినులు:

విష్ణుకుండిన వంశ స్థాపకుడు మొదటి మాధవవర్మ. ఇతడి తొలి రాజధాని వినుకొండ. తర్వాత కీసరగుట్ట (కరీంనగర్)కు మార్చాడు. ఇతడు 11 అశ్వమేధ యాగాలు చేసినట్లు పేర్కొంటారు. వాకాటక రాకుమార్తెను పెండ్లాడిన తొలి విష్ణుకుండిన రాజు మాధవ వర్మే. ఇతడు వేల్పూరు శిలాశాసనాన్ని వేయించాడు. పరమ బ్రాహ్మన్య, పరమేష్ఠి బిరుదులు. విష్ణుకుండినుల్లో తొలి సుప్రసిద్ధ రాజు గోవిందవర్మ. పల్లవులను ఓడించి గుండ్లకమ్మ వరకు రాజ్యాన్ని విస్తరించాడు. శాస్త్రాల్లో పండితుడు. బౌద్ధమతాభిమానియైన వైష్ణవుడు. ఇతడి రాణి పరమభట్టారికా మహాదేవి వేల్పూరులో బౌద్ధవిహారాన్ని నిర్మించింది. గోవిందవర్మ వేల్పూరు బౌద్ధ విహారానికి పెణుకుపర గ్రామాన్ని దానంగా ఇచ్చాడు. తుమ్మల గూడెం శాసనం వేయించాడు. బౌద్ధాన్ని స్వీకరించిన ఏకైక విష్ణుకుండిన రాజు గోవిందవర్మ.

విష్ణుకుండిన రాజుల్లో గొప్పవాడు రెండో మాధవవర్మ. ఇతడు అశ్వమేధ, రాజసూయ, నరమేధ యాగాలు చేశాడు.త్రికూటమలయాధిపతి, జనాశ్రయ బిరుదులు పొందాడు. రాజధానిని అమరపురం నుంచి దెందులూరు (వేంగి)కు మార్చాడు. ఉండవల్లి గుహల్లోని బుద్ధుడి శిల్పాన్ని శయనిస్తున్న విష్ణుమూర్తి విగ్రహం(అనంత సాయి)గా మార్చాడు. ఉండవల్లి గుహలపై పూర్ణకుంభాన్ని చెక్కించాడు (రాష్ట్ర అధికార చిహ్నం). ఇతడి కాలంలో అమరావతిలో బౌద్ధ, శైవ సంఘర్షణలు జరిగినట్లు, అమరావతిని అమరలింగేశ్వరస్వామి ఆలయంగా మార్చినట్లు ఫాహియాన్ పేర్కొన్నాడు. తర్వాత పాలించిన మూడో

SmartPrep

Downloaded from http://SmartPrep.in

మాధవవర్మ న్యాయసింహుడు, అవసిత వివిధ దివ్య లాంటి బిరుదులు పొందాడు. తన కుమారుడికే ఉరి శిక్ష విధించినట్లు దగ్గుపల్లి దుగ్గన రచించిన నచికేతోపాఖ్యానం గ్రంథం వివరిస్తోంది. నందిమల్లయ్య, ఘంట సింగన రచించిన ప్రబోధ చంద్రోదయం గ్రంథం ప్రకారం ఇతడి కాలంలో విజయదుర్గ కనకవర్షం కురిపించిందని, కాబట్టి విజయవాడను కనకపువాడగా పిలిచారని తెలుస్తుంది. చివరి విష్ణుకుండిన రాజు విక్రమేంద్రవర్మ / రెండో విక్రమేంద్రుడు. ఇతడికే మంచన భట్టారకుడు అనే నామాంతరం ఉన్నట్లు తెలుస్తోంది. ఇతడు సకల భువన రక్షాభరణై కాశ్రయ అనే బిరుదు పొందాడు. ఇతడు వేయించిన చిక్కుళ్ల తామ్ర శాసనంలోనే విజయోత్సవ సంవత్సరంబుల్ అనే తొలి తెలుగు వాక్యం ఉంది.

---

**ముఖ్యాంశాలు**

¤ విష్ణుకుండిన రాజులు ధర్మ విజయ బిరుదులను పొందారు.

(పల్లవులు ధర్మ మహారాజు బిరుదు పొందారు)

¤ బృహత్పలాయనులు రాష్ట్రాలను ఆహారములు అని, దాని అధిపతిని వ్యాపృతుడు అని పిలిచేవారు.

¤ శాలంకాయనుల కాలంలో గ్రామాధికారిని ముతుడ అని పిలిచేవారు.

¤ ఆంధ్రాధిపతి గజ ఘటములను సంగ్రహించిన పాలకుడిగా కందారరాజు పేరొందాడు.

¤ పల్లవులు తమ రాజ్యాన్ని పథములు, భోగాలు, మాడబములుగా విభజించారు.

¤ పల్లవుల కాలం నాటి స్థానికోద్యోగులను గుమిక అరణ్యాధికృత అని పిలిచేవారు.

¤ సరిహద్దు రాష్ట్రాలపై నియమించిన సైనిక రాజు ప్రతినిధిని గుల్మికుడు అనేవారు.

¤ రాజశాసనాలు బహిరంగపరిచే వాడిని శాసన సమరాంతకుడు అని, శాసనాలను అమలుపరిచే అధికారిని మహాబలాధికృత, దండనేత్ర అని పిలిచేవారు.

¤ వృత్తిపన్నుల ప్రస్తావన ఉన్న శాసనం - విళవట్టి శాసనం

¤ వేల్పూరు వద్ద గణపతి ప్రతిష్ఠ చేసిన రాజు - మొదటి మాధవవర్మ (వేల్పూరు శాసనం)

¤ ఇటీవల కర్నూలు జిల్లాలోని వీరాపురంలో ఇక్ష్వాకుల కాలంనాటి దేవాలయం బయల్పడింది.

Downloaded from http://SmartPrep.in

¤ భూత గ్రాహక స్వామి/ యముడు ఆలయం వేల్పూరులో ఉంది.

¤ గౌతమ బుద్ధుడు ధాన్యకటక ప్రాంతంలో కాలచక్ర తంత్రాన్ని బోధించాడు.

¤ వజ్రయాన సిద్ధాంతకర్త సిద్ధ నాగార్జునుడు ఆంధ్రదేశవాసి అని రామిరెడ్డి పల్లెశాసనం పేర్కొంది.

¤ శాసనాల్లో సంస్కృతాన్ని వాడటం ప్రారంభించింది ఇక్ష్వాకులు.

¤ తెలుగు భాషా పరిణామాన్ని వివరిస్తున్న పొట్లదుర్తిని రేనాటి చోడరాజు పుణ్యకుమారుడు వేయించాడు.

¤ భూస్పర్శ ముద్రలతో బుద్ధ ప్రతిమలు బొజ్జనకొండ (విశాఖపట్నం జిల్లా) వద్ద లభించాయి.

¤ మొగల్రాజపురంలో 5 గుహలున్నాయి. 4వ గుహలో దుర్గ, 5వ గుహలో శివ తాండవం/ నటరాజ/ అర్ధనారీశ్వర మూర్తి విగ్రహాలున్నాయి.

¤ ఉండవల్లి గుహలు 3. మధ్య గుహలో నాలుగు అంతస్థులతో అనంతసాయి గుడి(బుద్ధుడి శిల్పాన్ని శయనిస్తున్న విష్ణుమూర్తి విగ్రహంగా మలిచారు.) ఉంది.

¤ గుంటుపల్లి గుహాలయం సింహం ప్రతిరూపంతో ఉంటుంది. గుహ ముఖంపై ఉత్పత్తి పిడుగు అనే లేఖనం ఉంటుంది.

¤ నెల్లూరు జిల్లాలోని భైరవకొండలో 8 గుహలున్నాయి. వీటిలో రేనాటిచోడులు, విష్ణుకుండిన కాలం నాటి శైవమతానికి సంబంధించిన ఆధారాలున్నాయి.

SmartPrep

# శాతవాహన అనంతర యుగం

## ఇక్ష్వాకులు (క్రీ.శ. 225 – 300)

- ★ ఆంధ్రదేశాన్ని పాలించిన తొలి క్షత్రియ వంశం ఇక్ష్వాకులు. పురాణాల్లో వీరిని శ్రీ పర్వతీయులు, ఆంధ్ర భృత్యులుగా పేర్కొన్నారు. చివరి శాతవాహన చక్రవర్తి మూడో పులోమావిని ఓడించి, మొదటి శాంతమూలుడు ఇక్ష్వాకు రాజ్యాన్ని స్థాపించాడు. ఇక్ష్వాకుల్లో గొప్పవాడు వీరపురుషదత్తుడు. చివరి పాలకుడు రుద్రపురుషదత్తుడు. వీరి రాజధాని విజయపురి. రాజచిహ్నం సింహం.
- ★ వాయుపురాణం ప్రకారం అయోధ్యను పాలించిన ఇక్ష్వాకుడి కుమారుడు వికుక్షి. ఇతడు తన తండ్రి అనంతరం రాజ్యపాలన చేశాడు. విష్ణుపురాణంలో ఇక్ష్వాకులను బుద్ధుడి వారసులుగా పేర్కొన్నారు. బుహ్లర్, రాప్సన్ పండితులు ఇక్ష్వాకులు అయోధ్య ప్రాంతం నుంచి దక్షిణ దేశానికి వలస వచ్చారని పేర్కొన్నారు.
- ★ జైన గ్రంథం– ధర్మామృతం ప్రకారం ఇక్ష్వాకు వంశస్థుడైన యశోధనుడు లేదా యశోధర్ముడు వేంగి దేశానికి వచ్చి ప్రతిపాలపురాన్ని నిర్మించాడు. వీరపురుషదత్తుని నాగార్జునకొండ శాసనం ఇక్ష్వాకులను శాక్యముని వంశీయులుగా పేర్కొంటోంది.
- ★ కాల్డ్‌వెల్ పండితుడు మాత్రం కృష్ణా నదీ తీరంలో ఇక్షు (చెరకు) చిహ్నాన్ని ఆరాధించే స్థానిక గణరాజులే ఇక్ష్వాకులయ్యారని పేర్కొన్నాడు. పురాణాలు ఏడుగురు రాజులను పేర్కొనగా శాసనాల్లో మాత్రం నలుగురి పేర్లే కనిపిస్తున్నాయి. పల్లవరాజు వీరకూర్చ వర్మ మంచికల్లు శాసనం, శివస్కంధ వర్మ మైదవోలు శాసనాల ప్రకారం ఇక్ష్వాకులు పల్లవుల చేతిలో ఓడిపోయారు. నాగార్జునకొండ, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి శాసనాలు ఇక్ష్వాకుల గురించి వివరిస్తున్నాయి.

### మొదటి శాంతమూలుడు (శ్రీక్షాంతామూలుడు) (క్రీ.శ. 225 – 245)

- ★ ఇక్ష్వాక రాజ్యస్థాపకుడు. రెంటాల, కేశనపల్లి శాసనాల ప్రకారం ఇతడు అశ్వమేధ, వాజపేయాది యాగాలు చేశాడు. నాగార్జునకొండలో అశ్వమేధ యాగ వేదిక బయల్పడింది. ఇతడి భార్య మాఠరీదేవి. కుమార్తె శాంతిసిరి, కుమారుడు వీరపురుషదత్తుడు. నాగార్జునకొండ వద్ద శాంతమూలుడు కార్తికేయ ఆలయాన్ని నిర్మించాడు. లక్ష నాగళ్లతో భూమిని సాగుచేయించి, 'శతసహస్ర హాలక' బిరుదు పొందాడు.

### వీరపురుషదత్తుడు (క్రీ. శ. 245 – 265)

- ★ ఇతడి కాలాన్ని దక్షిణ భారతదేశ చరిత్రలో బౌద్ధమతానికి స్వర్ణయుగంగా పేర్కొంటారు. బౌద్ధ మతాభిమాని.
- ★ మేనరికపు వివాహాలను ప్రారంభించింది వీరపురుషదత్తుడే. ఇతడు తన 6వ పాలనా సంవత్సరంలో నాగార్జునకొండ మహాచైత్యాన్ని పునర్నిర్మించి ఆయక స్తంభాలను నిలిపాడు.
- ★ ఇతడి రాజ భాండాగారికుడైన బోధిశర్మ మేనకోడలు ఉపాసికా బోధిశ్రీ శ్రీ పర్వతం వద్ద చుళధమ్మగిరిపై చైత్యాన్ని నిర్మించింది. ఇతడు నాగార్జునకొండ వద్ద పుష్పభద్రస్వామి హారీతీ, అష్టభుజ స్వామి ఆలయాలను నిర్మించాడు. ఆలూరు, ఉప్పుగొండూర్, నాగార్జునకొండ శాసనాలను వేయించాడు.

  **గమనిక:** అష్టభుజస్వామి ఆలయాన్ని అభీరులు నిర్మించినట్లు బీఎస్ఎల్ హనుమంతరావు పేర్కొన్నారు.

### ఎహూవల శాంతమూలుడు లేదా రెండో క్షాంతామూలుడు (క్రీ.శ. 265 – 290)

- ★ వీరపురుషదత్తుడు, భట్టిమహాదేవిల కుమారుడు. ఆంధ్రదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని వేయించిన పాలకుడు. తన 11వ పాలనా సంవత్సరంలో శాసనాల్లో సంస్కృత భాష వాడకాన్ని ప్రారంభించాడు. తొలి హిందూ ఆలయాలను నిర్మించిన పాలకుడిగా పేరొందాడు. రెండు శివాలయాలు, ఒక వైష్ణవ ఆలయాన్ని నిర్మించాడు. మహాసేన దేవాలయాన్ని నిర్మించాడు. ఇతడి సేనాని ఎలిసిరి కుమారస్వామి దేవాలయాన్ని నిర్మించాడు. సోదరి కొడబలసిరి (కొండ బాలశ్రీ) నాగార్జున కొండ వద్ద మహీశాసకులకు ఒక విహారాన్ని నిర్మించింది.

### రుద్రపురుషదత్తుడు (క్రీ.శ. 290 – 300)

- ★ చివరి ఇక్ష్వాక రాజు. ఇతడి శాసనాలు గురజాల, నాగార్జున కొండ ప్రాంతాల్లో లభించాయి. తన 11వ పాలనా సంవత్సరంలో తల్లి పేరున ఛాయాస్తంభాన్ని వేయించాడు. తన శాసనాల్లో బృహత్ఫలాయనుల గురించి ప్రస్తావించాడు. పల్లవరాజు సింహవర్మ చేతిలో ఓడిపోయాడు.

## ఇక్ష్వాకుల సాంస్కృతిక సేవ

- ★ దక్షిణ భారతదేశంలో హిందూ దేవాలయాల నిర్మాణాన్ని ఇక్ష్వాకులే ప్రారంభించారు. వీరి కాలంలో నిర్మితమైన దేవాలయాలు ఇటీవల కర్నూలు జిల్లాలోని వీరాపురంలో బయల్పడ్డాయి. ఉపాసికా బోధిశ్రీ కశ్మీర్, చైనా దేశాల్లో బౌద్ధమత ప్రచారానికి ధనసాయం చేసింది.
- ★ దేశంలో తొలి ద్వీపపు మ్యూజియంను నాగార్జున కొండ వద్ద ఏర్పాటు చేశారు. భారతదేశంలో తొలి బౌద్ధ విశ్వవిద్యాలయమైన నాగార్జునకొండ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేశారు.
- ★ వీరపురుషదత్తుడి కాలంలో ఈ విద్యాలయానికి రెండో నాగార్జునాచార్యుడు ఉపకులపతిగా వ్యవహరించాడు. విజయపురిని 'దక్షిణాది బుద్ధగయ'గా పేర్కొనేవారు. నాటి రాష్ట్ర పాలకులను మహాతలవర అనేవారు. మొదటి శాంతమూలుడి ఫణిగిరి శాసనంలో మహాతలవర పదం కనిపిస్తుంది.
- ★ గ్రామ సముదాయాలను గ్రామపంచిక అనేవారు. వర్తక బృందాలను నేగమాలు (నిగమాలు) అనేవారు. మోటుపల్లి, ఘంటశాల నాటి ప్రధాన ఓడరేవులు. శాంతిశ్రీ (శాంతసిరి) చైత్యాన్ని, కొండ బాలశ్రీ (కొండబలసిరి) విహారాన్ని నిర్మించారు. మాఠరీదేవి అమరావతిలో నివసించే బౌద్ధ భిక్షువులకు నెలరోజులపాటు అన్నదానవ్రతం చేసింది. నాగార్జునకొండ వద్ద ఉన్న బౌద్ధ విహారాలను పల్లవులు నాశనం చేశారు.

## బృహత్పలాయనులు (క్రీ.శ. 300 – 325)

- ★ ఇక్ష్వాకులకు సామంతులుగా ఉన్న బృహత్పలాయనులు వారి అనంతరం కృష్ణానది ఉత్తర భాగంలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. వీరి చరిత్రకున్న ఒకే ఒక ఆధారం - కొండముది తామ్ర శాసనం. రాజ్య స్థాపకుడు జయవర్మ. రాజధాని కుడూర. దక్షిణ భారతదేశంలో తొలి తామ్ర శాసనం కొండముది తామ్రశాసనం. ఇది గుంటూరు జిల్లాలోని తెనాలి వద్ద లభించింది. జయవర్మ తన 10వ పాలనా సంవత్సరంలో ఈ శాసనాన్ని వేయించాడు.
- ★ జయవర్మ కృష్ణా జిల్లాలోని పంతూర/ పాంటూరు గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేశాడు. మహేశ్వర పాద పరిగ్రహీత బిరుదు పొందాడు. నాటి రాజభాష ప్రాకృతం. ఆహారం (రాష్ట్రం) పాలకుడిని వ్యాపృతుడు అనేవారు. జయవర్మ నాధిపతి బాపమహావర్మ.
- ★ జయవర్మ రాజధాని కుడూరే నేటి గూడూరు అని జోవోదూబ్రే అనే చరిత్రకారుడు పేర్కొనగా, నేటి కోడూరు అని బి. కృష్ణారావు పేర్కొన్నారు.

## శాలంకాయనులు (క్రీ.శ. 300 – 440)

- ★ బప్ప భట్టారక పాదభక్తులుగా పేరొందిన శాలంకాయనులు వేంగిని రాజధానిగా చేసుకుని ఆంధ్రదేశాన్ని పాలించారు. శాలంకాయన రాజ్య స్థాపకుడు విజయదేవవర్మ లేదా విక్రమదేవవర్మ చివరి పాలకుడు విజయ స్కందవర్మ.
- ★ శాలంకాయనుల చరిత్రకు మూడు ప్రాకృత శాసనాలు, ఆరు సంస్కృత శాసనాలు, ఒక ప్రాకృత + సంస్కృత మిశ్రమ శాసనం ప్రధాన ఆధారం. టాలమీ తన రచనల్లో బెన్‌గురాన్ (వేంగి) దగ్గర్లో సలెకినాయ్ (శాలంకాయన్) వంశస్థులున్నట్లు పేర్కొన్నారు.
- ★ బర్మా గ్రంథాల్లో కూడా శాలంకాయన రాజ్యం గురించి సాన్-లాన్-క్రోన్ అని పేర్కొన్నారు. శాలంకాయన అంటే నంది అని అర్థం. వారి రాజ లాంఛనం వృషభం. ఆరాధ్య దైవం చిత్రరథస్వామి. బప్ప భట్టారక పాదభక్తులు అంటే తండ్రిని దైవంగా భావించేవారు అని అర్థం.
- ★ ఏలూరు ప్రాకృత శాసనం ప్రకారం రాజ్యస్థాపకుడు విజయదేవవర్మ. కానుకొల్లు, గుంటుపల్లి శాసనాల ప్రకారం శాలంకాయన స్వతంత్ర అధికారాన్ని స్థాపించింది హస్తివర్మ. సముద్రగుప్తుడి చేతిలో ఓడిపోయిన వేంగి పాలకుడు. ఇతడు నానా ప్రకార విజయస్య, ధర్మ మహారాజ లాంటి బిరుదులు పొందాడు.
- ★ ఏలూరు సమీపంలో చిత్రరథస్వామి ఆలయాన్ని నిర్మించాడు. భావ వివేకుడు, బుద్ధదత్తుడు అనే పండితులను పోషించాడు. భావ వివేకుడి పేరు మీదుగానే బాపట్ల వెలసింది.
- ★ హస్తివర్మ అనంతరం అతడి కుమారుడు మొదటి నందివర్మ గోసహస్ర ప్రదాయి, వివిధ ధర్మ ప్రదానస్య లాంటి బిరుదులతో పరిపాలించాడు. ఇతడి అనంతరం రెండో దేవవర్మ, అచండవర్మ, రెండో హస్తివర్మ, రెండో నందివర్మ, విజయస్కంధ వర్మ పరిపాలించారు.

★ రెండో దేవవర్మను ఓడించి, అఛండవర్మ రాజ్యానికి వచ్చినట్లు ధారకాటూరి శాసనం తెలుపుతోంది. అఛండ వర్మ అనంతరం అతడి సోదరుడు రెండో హస్తివర్మ రాజ్యానికి వచ్చినట్లు పెనుగొండ శాసనం వివరిస్తోంది. శాలంకాయనుల్లో ఎక్కువ శాసనాలు వేయించిన పాలకుడు రెండో నందివర్మ. ఇతడు గుంటుపల్లిలోని బౌద్ధ క్షేత్రానికి దానధర్మాలు చేశాడు.

★ చివరి శాలంకాయన రాజు విజయ స్కంధవర్మ. నాటి ప్రధాన ఓడరేవు ప్రాలూర. గ్రామాధికారిని ముతుడ అని పిలిచేవారు. మున్యద అనే రాజకీయోద్యోగి గురించి ఏలూరు శాసనం వివరిస్తోంది. ఆంధ్రదేశంలో విష్ణుదేవాలయాలు ఉన్నట్లు పెదవేగి శాసనం తొలిసారిగా తెలియజేసింది. శాలంకాయన రాజ్యాన్ని దిఙ్నాగుడు సందర్శించాడు. అతడు ప్రమాణ సముచ్ఛయం అనే గ్రంథాన్ని రచించాడు.

### ఆనంద గోత్రజులు

★ త్రికూట పర్వతాధిపతులుగా పేరొందిన ఆనంద గోత్రజులు కందారపురం (గుంటూరు జిల్లా) ను రాజధానిగా చేసుకుని పరిపాలించారు. రాజ్యస్థాపకుడు కందారరాజు. గొప్పవాడు దామోదరవర్మ. చివరి పాలకుడు అత్తివర్మ. రాజభాష ప్రాకృతం. మార్కండేయ పురాణంలో వీరిని గోలంగుల వంశస్థులుగా పేర్కొన్నారు.

★ ఆనందగోత్రజ వంశ రాజ్య స్థాపకుడు కందారరాజు. ఇతడు చేజెర్ల శాసనం చేయించాడు. కందారపురాన్ని నిర్మించి రాజధానిగా చేసుకుని పాలించాడు. కందారపురమే నేటి గుంటూరు జిల్లాలోని కంతేరు.

★ శాసనాల్లో వీరిని త్రికూటాధిపతులుగా, కపిధ్వజులుగా పేర్కొన్నారు. త్రికూట పర్వతం అంటే నేటి కోటప్పకొండ.

**గమనిక:** శ్రీశైలంను కూడా త్రికూట పర్వతంగా పిలుస్తారు.

★ ఆనంద గోత్రజుల్లో గొప్పవాడైన దామోదరవర్మ మట్టిపాడు శాసనం వేయించాడు. హిరణ్యగర్భోద్భవ అనే బిరుదు పొందాడు. బౌద్ధ చైత్యంగా ఉన్న 'చేజర్లలో కపోతేశ్వరాలయాన్ని నిర్మించి, హిందూ ఆలయంగా మార్చాడు. ఈ ఆలయ గోడలపై శిబి చక్రవర్తి కథను శిల్పాలుగా మలిచారు. దామోదరవర్మ అంతకూర గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేశాడు. దామోదరవర్మకు 'సమ్యక్సం బుద్ధస్య పదాను ధాతస్య' అనే బిరుదు కూడా ఉంది.

★ చివరి పాలకుడైన అత్తివర్మ గోరంట్ల తామ్రశాసనాన్ని వేయించాడు. అంతకూర గ్రామాన్ని కోటిశర్మ అనే బ్రాహ్మణుడికి దానం చేశాడు. ఈ శాసనంలో ఇతడి బిరుదు కూడా హిరణ్య గర్భోద్భవ అనే ప్రకటించారు. పల్లవులు ఈ రాజులను ఓడించారు.

## మాదిరి ప్రశ్నలు

**1.** ఇక్షు చిహ్నాన్ని ఆరాధించిన వారే ఇక్ష్వాకులయ్యారు అని ఎవరు పేర్కొన్నారు?

1) వోగెల్ 2) గోపాలాచారి 3) కాల్డ్‌వెల్ 4) జోవోదూబ్రే

**2.** ఆంధ్రదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని వేయించిన పాలకుడు ఎవరు?

1) మొదటి శాంతమూలుడు 2) రెండో శాంతమూలుడు

3) వీరపురుషదత్తుడు 4) రుద్రపురుషదత్తుడు

**3.** దక్షిణ దేశంలో వీరపురుషదత్తుడి కాలాన్ని ఏ మతానికి స్వర్ణయుగంగా పేర్కొంటారు?

1) బౌద్ధ మతం 2) జైన మతం

3) వైష్ణవ మతం 4) శైవ మతం

**4.** శత సహస్ర హాలక బిరుదు పొందిన రాజు ఎవరు?

1) మొదటి శాంతమూలుడు 2) రెండో శాంతమూలుడు

3) వీరపురుషదత్తుడు 4) రుద్రపురుషదత్తుడు

**5.** ఇక్ష్వాకుల కాలంనాటి దేవాలయాలు బయల్పడిన వీరాపురం ఏ జిల్లాలో ఉంది?

1) నెల్లూరు 2) గుంటూరు 3) కృష్ణా 4) కర్నూలు



www.eenadupratibha.net

**6.** మేనరికపు వివాహాలను ప్రారంభించిన ఇక్ష్వాక రాజు ఎవరు?

1) వీరపురుషదత్తుడు
2) రుద్రపురుషదత్తుడు
3) మొదటి శాంతమూలుడు
4) రెండో శాంతమూలుడు

**7.** దక్షిణ భారతదేశంలో తొలి తామ్రశాసనం?

1) మట్టిపాడు 2) చేజెర్ల 3) కొండముది 4) గుంటుపల్లి

**8.** బృహత్పలాయనుల చరిత్రకు ఉన్న ఏకైక శాసన ఆధారం.....

1) నాగార్జునకొండ శాసనం
2) మట్టిపాడు శాసనం
3) మైదవోలు శాసనం
4) కొండముది శాసనం

**9.** బృహత్పలాయనుల రాజధాని కుడూరను నేటి కోడూరుగా ఎవరు పేర్కొన్నారు?

1) జోవోదూబ్రే 2) గుత్తి వెంకట్రావు 3) బి. కృష్ణారావు 4) బార్నెట్

**10.** కృష్ణా జిల్లాలో ఉన్న పాంటూరు (పంతూర) గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేసింది ఎవరు?

1) జయవర్మ
2) ఇంద్రవర్మ
3) మాధవవర్మ
4) ప్రోలయ నాయకుడు

**జవాబులు**

1-3; 2-2; 3-1; 4-1; 5-4; 6-1; 7-3; 8-4; 9-3; 10-1.

**రచయిత: బి. నాగరాజు**

www.eenadupratibha.net

## శాతవాహనులు

శాతవాహన వంశస్థాపకుడు శ్రీముఖుడు. నానాఘాట్ , హాతిగుంఫా శాసనాల్లో శ్రీ శాతకర్ణి గురించి వర్ణించారు. శాతవాహన రాజుల్లో ప్రసిద్ధుడు గౌతమీ పుత్రశాతకర్ణి. ఇతడి గురించి నాసిక్ శాసనంలో ఉంది. హాలుడు ప్రాకృతంలో 'గాథా సప్తశతి' గ్రంథం రచించాడు. ఒకటో పులోమావి చివరి కణ్వ పాలకుడైన సుశర్మను సంహరించాడు. యజ్ఞశ్రీ శాతకర్ణి రుద్రదాముని కుమార్తెను వివాహం చేసుకున్నాడు. యజ్ఞశ్రీ శాతకర్ణి శాతవాహన చివరి రాజుల్లో గొప్పవాడు. శాతవాహనుల్లో చివరి పాలకుడు మూడో పులోమావి.

## కంచి పల్లవులు (క్రీ.శ. 300-888)

పల్లవ వంశ స్థాపకుడు 'వీరకూర్చవర్మ'. ఇతడి కుమారుడు శివస్కందవర్మ. మహాపల్లవ వంశానికి మూల పురుషుడు సింహ విష్ణువు. ఇతడు చోళ , పాండ్య, సింహళ రాజులను ఓడించి , 'అవనీసింహ' అనే బిరుదు పొందాడు. ఇతడి కుమారుడైన మహేంద్రవర్మను చాళుక్యరాజు రెండో పులకేశి 'పుల్లలూర్' యుద్ధంలో ఓడించాడు. మహేంద్రవర్మ 'మత్తవిలాస ప్రహసనం ' అనే వ్యంగ్య నాటకాన్ని రచించాడు. ఇతడు గొప్ప శిల్పకళాపోషకుడు. మామండనూర్, దళవదూర్ గృహాలయాలు , చిత్తన్న వానల్‌లోని కుడ్య చిత్రాలు ఇతడి కళాపోషణకు నిదర్శనాలు. మహేంద్రవర్మ కుమారుడు

నరసింహవర్మ పల్లవ రాజులందరిలో అగ్రగణ్యుడు. ఇతడు రెండో పులకేశిని చంపి తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు.

## మొదటి నరసింహవర్మ (క్రీ.శ. 630 - 668):

ఇతడు శివ భక్తుడు. ఇతడు కైలాసనాథ , తీర (షోర్ టెంపుల్) దేవాలయాలను నిర్మించి కళా ప్రపంచంలో చిరస్మరణీయ స్థానం సంపాదించాడు. ఇతడు 641లో పులకేశిని ఓడించాడు. చోళ, పాండ్య పాలకులు ఇతడికి సామంతులుగా ఉన్నారు. ఇతడు సాధించిన విజయాల వల్ల 'వాతాపికొండ', 'మహామల్ల' బిరుదులతో కీర్తి పొందాడు. సంస్కృత కిరాతార్జునీయ్య కావ్యాన్ని రచించిన భారవి ఇతడి ఆస్థానకవి. ఇతడి కాలంలో యువాన్‌చాంగ్ కంచిని దర్శించాడు.

**నందివర్మ:** 'పల్లవ మల్ల' బిరుదాంకితుడు. ఇతడు వైకుంఠ పెరుమాళ్ దేవాలయాన్ని నిర్మించాడు. పల్లవుల దేవాలయ శిల్పకళలో ఆలయాలు, మండపాలు, రథాలు అనే మూడు రకాల నిర్మాణాలు ఉన్నాయి. వరాహ , త్రిమూర్తి, మహిషాసురమర్ధని, పంచపాండవుల మండపం (రథాలు) నందివర్మ శిల్ప కళాపోషణకు తార్కాణాలు. పల్లవుల పాలనా వ్యవస్థ మౌర్యులు, ఆంధ్ర శాతవాహనుల పరిపాలనా వ్యవస్థను పోలి ఉంది.

## పశ్చిమ చాళుక్యులు (క్రీ.శ. 500-757)

పశ్చిమ చాళుక్కుల రాజధాని 'వాతాపి' లేదా 'బాదామి'. వీరిని వాతాపి లేదా బాదామి చాళుక్యులు అని కూడా అంటారు. చాళుక్య

వంశ మూలపురుషుడు జయసింహ వల్లభుడు. సత్యాశ్రయ పులకేశి 'వాతాపి' (బీజాపూర్ జిల్లా, కర్ణాటక) నగరాన్ని నిర్మించి దాన్ని రాజధానిగా చేసుకున్నాడు. రెండో పులకేశి దక్షిణాపథ సార్వభౌముడిగా కీర్తి పొందాడు. ఇతడు 'ఐహోల్' వద్ద రాయించిన శాసనం అతడి విజయాల గురించి వర్ణిస్తుంది. ఇతడు ఎలిఫెంటా , పట్టాడక్కల్ దేవాలయాన్ని నిర్మించాడు. రెండో హర్షుడిని ఓడించాడు.

### తూర్పు చాళుక్యులు (క్రీ.శ. 630-970)

ఆంధ్ర సంస్కృతి , తెలుగు భాషకు తూర్పు చాళుక్యులు ఎనలేని సేవ చేశారు. ఈ వంశంలో రాజరాజ నరేంద్రుడు ఆంధ్ర భాషా సాహిత్య పరిపోషకుడిగా పేరుపొందాడు. ఈ వంశ స్థాపకుడైన కుబ్జ విష్ణువర్ధనుడికి 'విషమసిద్ధి' అనే బిరుదు ఉంది.

### కళ్యాణి చాళుక్యులు (క్రీ.శ. 973-1189)

తైలపుడు రాష్ట్రకూట రాజును ఓడించి చాళుక్య రాజ్యాన్ని పునఃస్థాపించాడు. ఇతడు 'కళ్యాణి'ని రాజధానిగా చేసుకొని పాలించాడు. కళ్యాణి చాళుక్యుల కాలంలో కన్నడ , సంస్కృత భాషలు అభివృద్ధి చెందాయి. బసవేశ్వరుడు వీరశైవ (ఆరాధ్య) మతాన్ని స్థాపించాడు.

### మాన్యఖేట రాష్ట్రకూటులు (క్రీ.శ. 757-973)

జైనమతానికి, కన్నడ భాషకు మాన్యఖేట రాష్ట్రకూటులు ఎనలేని సేవ చేశారు. ఈ వంశానికి మూల పురుషుడు దంతి దుర్గుడు ( 752-56). ఇతడికి 'ఖడ్గావలోక', 'వైరమేఘ' అనే బిరుదులు ఉన్నాయి.

ధ్రువుడు (780-92): ఇతడి కాలంలో రాష్ట్రకూట సామ్రాజ్యం అఖిల భారత ప్రతిష్టను పొందింది. గంగా కావేరీ నదుల మధ్య వీరికి ఎదురే లేకుండా పోయింది. ధ్రువుడికి నిరుపమ , కలివల్లభ, శ్రీ వల్లభ , ధారావర్ష అనే బిరుదులున్నాయి.

**మూడో గోవిందుడు (792-814):**

ఇతడి కాలంలో రాష్ట్రకూట ప్రతిష్ట మహోన్నత స్థితికి చేరింది. ఇతడు జగత్తుంగ, ప్రభూత వర్ష అనే బిరుదులు ధరించాడు. ఇతడి కాలంలో ఉత్తరాపథంపై రాష్ట్రకూటుల అధికారం చెక్కు చెదరలేదు.

**అమోఘవర్షుడు:** 'మాన్యఖేత' అనే దుర్గాన్ని నిర్మించి రాజధానిగా చేశాడు. సోదరి శీల మహాదేవిని రెండో విజయాధిత్యుడి కుమారుడైన కలి విష్ణువర్ధనుడికి ఇచ్చి వివాహం జరిపించాడు. ఈవిధంగా వేంగి చాళుక్యుల మైత్రిని సాధించాడు. గంగ , అంబిరాజులను సామంతులుగా చేసుకున్నాడు. ఇతడు కన్నడ భాషలో గొప్ప పండితుడు.

**రెండో కృష్ణ:** ఇతడు చోళరాజ పరాంతకుడి చేతిలో 'వల్లా యుద్ధం'లో ఓడిపోయాడు. ఇతడిని 'అకాలవర్షుడు'గా పేర్కొంటారు. రాష్ట్రకూటుల్లో మూడో కృష్ణ చివరి గొప్పరాజ. పరాంతకుడు 'తక్కోల యుద్ధం'లో ఓటమిపాలయ్యాడు. అమోఘవర్షుడు 'కవిరాజ మార్గం' అనే అలంకార గ్రంథాన్ని రచించాడు. ఎలిఫెంటా , ఎల్లోరాల్లో రాష్ట్రకూటుల శిల్పకళను చూడొచ్చు. రాష్ట్రకూట రాజు ఒకటో కృష్ణుడు ఎల్లోరా (మహారాష్ట్ర)లో కైలాస దేవాలయాన్ని నిర్మించాడు. ఇది

విద్యా-వికాస-వార్త-సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdrr7Jhup5fdmGw

ఏకశిలా నిర్మితం. దీన్ని నిర్మించడానికి 150 ఏళ్లు పట్టింది. పశ్చిమ కనుమల్లో ఒక కొండరాయిని ఎన్నుకొని దాన్ని కొండల నుంచి వేరు చేసి దేవాలయంగా మలిచారు. ప్రపంచంలో ఈ తరహా దేవాలయం ఎక్కడా లేదు.

## తంజావూరు చోళులు

ఈ చోళ వంశస్థాపకుడు విజయాలయుడు. ఇతడు ఉరైయూర్‌లో క్రీ.శ. 850 ప్రాంతంలో పల్లవ సామంతుడుగా ఉంటూ పాండ్య సామంతుడైన ముత్తరయార్‌ను ఓడించి తంజావూర్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇతడి కాలం నుంచి చోళుల విజృంభణ ప్రారంభమైంది.

https://t.me/joinchat/AAAAAEdOer7Jhup5fdmvGw

**రాజరాజ (క్రీ.శ. 985-1014):** చోళ రాజ్య ప్రతిష్ఠను పునరుద్ధరించి నూతనాధ్యాయాన్ని ప్రారంభించాడు. చోళుల ఇష్టదైవమైన శివుడికి బృహదీశ్వరాలయం (రాజరాజేశ్వరి దేవాలయం) నిర్మించాడు. ఇదే చోళకళకు ప్రసిద్ధి. భూమిశిస్తు విధానాన్ని సక్రమంగా అమలుపరచడానికి వ్యవసాయ భూములను 'సర్వే' చేయించాడు. ఇతడికి రాజరాజ (ది గ్రేట్) అనే బిరుదు ఉంది.

**రాజేంద్ర చోళుడు (క్రీ.శ. 1014-1044):** ఇతడు రాజరాజ కుమారుడు. శ్రీవిజయ సామ్రాజ్యంపై దండెత్తి శైలేంద్ర రాజును ఓడించాడు. క్రీ.శ. 1012లో అతడి రాజధాని నగరం 'కందరం'ను ముట్టడించాడు. బంగాళాఖాతం , హిందూ మహాసముద్రాలపై

ఆధిపత్యం సాధించాడు. ఇతడు ‘కదరగొండన్’, ‘త్రి సముద్రాధీశ్వర’ అనే బిరుదులు పొందాడు. బెంగాల్‌పై విజయం సాధించాడు. తల్లి కోరికపై ‘గంగైకొండ చోళపురం’ అనే నగరాన్ని నిర్మించాడు. దీన్ని తన రాజధానిగా చేసుకొని పాలించాడు.

**ఒకటో రాజాధిరాజ (క్రీ.శ. 1044-52):** ఇతడు రాజేంద్రుడి కుమారుడు. కళ్యాణి చాళుక్య రాజైన సోమేశ్వరుడిని ‘కొప్పం’ యుద్ధంలో ఓడించాడు. కానీ అదే యుద్ధంలో ప్రాణాలు కోల్పోయాడు. మధుర, సింహళంలో చెలరేగిన తిరుగుబాట్లను అణచివేశాడు.

**రెండో రాజేంద్రుడు (క్రీ.శ. 1052-64):** ఇతడు రాజాధిరాజ సోదరుడు. చాళుక్యరాజును ‘కూడల్ సంగమ యుద్ధంలో’ ఓడించి కొల్హాపూర్ వద్ద విజయ స్తంభాన్ని వేయించాడు.

https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdm-Gw

**వీర రాజేంద్రుడు (క్రీ.శ. 1064-70):** వేంగి, కళింగ, చక్రకూట పాలకులపై దాడులు చేశాడు. చాళుక్య రాజులను, విక్రమాదిత్యుడిని ఓడించాడు. ఇతడు తన కుమార్తెలను విక్రమాదిత్యుడు, కళింగ గంగ యువరాజైన రాజరాజకు ఇచ్చి వివాహం చేశాడు.

**మొదటి కులోత్తుంగ చోళుడు (క్రీ.శ. 1070 - 1120):** వీర రాజేంద్రుడి తర్వాత వారసులు లేకపోవడం వల్ల రాజరాజ నరేంద్రుడు, అమ్మంగదేవికి జన్మించిన రాజేంద్రుడు అధికారంలోకి వచ్చాడు. ఇతడు కులోత్తుంగ చోళుడు అనే పేరుతో సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడిది చాళుక్య చోళ వంశం.

చోళుల కాలం తమిళ సాహిత్యానికి స్వర్ణయుగం. కంబకవి తమిళంలో రామాయణాన్ని రచించాడు. జయకొండార్ 'పెరియపురాణం' గ్రంథాన్ని రాశాడు.

## ద్రావిడ దేవాలయాలు

భారతీయ వాస్తుశైలిలో ద్రావిడశైలి ప్రసిద్ధమైంది. ద్రావిడ శైలి దేవాలయాల్లో ప్రముఖమైనవి బృహదీశ్వరాలయం , శ్రీ రంగనాథ స్వామి ఆలయం, మీనాక్షి దేవాలయం.

## బృహదీశ్వరాలయం

దీన్ని చోళ చక్రవర్తి తంజావూరులో నిర్మించాడు. ఇది ద్రావిడ శైలికి ప్రతీక. ఈ దేవాలయం గోపురంపై ఉన్న ఏకైక కలశం బరువు 90 టన్నులు.

విద్యా-ఉద్యోగ-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdnvGw

## రంగనాథ స్వామి ఆలయం

ద్రావిడ దేవాలయాల్లో ఇది అతి పెద్దది. ఇది కావేరి ఒడ్డున ఉన్న శ్రీరంగంలో ఉంది. ఇక్కడ స్వామి విగ్రహం శయనాకార రూపంలో ఉంటుంది. ఈ రూపంలో ఉన్న మరో విగ్రహం నెల్లూరులోని శ్రీ రంగనాయకుల దేవాలయంలో మాత్రమే ఉంది.

## మీనాక్షి దేవాలయం

నాయకరాజ కాలంలో మదురైలో నిర్మించారు. ఈ ఆలయంలో పలు ప్రాకారాలు, గోపురాలు ఉన్నాయి.